ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జనవరి 25, 2026 | సంపుటి - 22 | సంచిక 123 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ప్రత్యేక కథనాలతో పాఠకుల మన్ననలు పొందుతున్న నినాదం దినపత్రిక


మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2

# స్టేట్‌లో దోస్తీ.. లోకల్‌లో కుస్తీ..

- గూడెంలో కాంగ్రెస్, సిపిఐ మధ్య పొత్తు పొసగేనా..!
- నేతలు సై అంటున్నా.. క్యాడర్ నై అంటున్నారా..!?
- కార్పొరేషన్ ఎన్నికల్లో కలిసి పోటీపై నో క్లారిటీ..
- సత్తా చాటుదామంటూనే వేర్వేరుగా మీటింగ్‌లు.. ఆశావహుల వేట
- తొలి మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎవరికి వారే ఎత్తులు
- రిజర్వేషన్ల ఖరారుతో వేడెక్కిన గూడెం రాజకీయం

2



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి24(నినాదం)

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ జోరందుకుంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత తొలిసారి జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో తొలి మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి. గెలుపు గుర్రాలను వేటాడే పనిలో బిజీబిజీగా నేతలు గడుపుతున్నారు. కొందరు రహస్య మంతనాలు చేస్తుండగా, రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన వారు నేరుగా డివిజన్ ప్రజలతో కలుసుకుని ప్రచారం సైతం ముమ్మరం చేస్తున్నారు. అయితే ఈ రసవత్తర పోరులో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఏ పార్టీతో ఏ పార్టీ జత కట్టే అవకాశాలు ఉంటాయనే దానిపై కార్పొరేషన్ ప్రజల్లో ఇంకా స్పష్టత రాలేదు. అయితే దోస్త్ మేరా దోస్త్ అంటూ స్నేహగీతం పాడుకుంటున్న కాంగ్రెస్, సీపీఐ మాత్రం ఈ ఎన్నికను ఎంతో ప్రస్టేజీగా తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రమంతా దోస్తీ ఉన్నా కొత్తగూడెంలో మాత్రం కుస్తీ పడుతున్నట్టుగా తెలుస్తోంది.

## చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

- కెనడాను హెచ్చరించిన ట్రంప్
- డోనాల్డ్ ట్రప్ నిర్ణయాలతో మార్కెట్లలో అనిశ్చితి
- బంగారం పెరుగుదలకు కారణమంటున్న నిపుణులు
- అమెరికాను కుదిపేస్తున్నమంచు తుఫాన్
- ఎమర్జెన్సీ ప్రకటించిన పలు రాష్ట్రాలు
- 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు వెల్లడి
- అమెరికాలో దారుణ ఘటన
- కుటుంబ తగాదాలతో నరమేథం

6 వివరాలు

మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గుచూపుతున్నారు.



## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు

2

## ఆప్యాయత పరిమళించే.. మనసులు పులకించే..



2 వివరాలు

- ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలతో మంత్రి అడ్లూరి
- రెండు గంటలసేపు కార్యకర్తలతో కలివిడిగా

జగిత్యాల ప్రతినిధి, (నినాదం)

గుండెలోన రగిలిన బాధను ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన రూపంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు భావోద్వేగంతో వివరించారు. మంత్రి కూడా కార్యకర్తల్లో కార్యకర్తలాగా కలిసిపోయి ఓపికతో గంటసేపు బాదలు పంచుకున్న సన్నివేశం కార్యక్రమాన్ని చూసే వారి కళ్ళు చెమ్మగిల్లాయి. శనివారం రాయికల్ మున్సిపల్ పట్టణంలో ఒరిజినల్ కాంగ్రెస్ వలస కాంగ్రెస్, రెండు కార్యక్రమాలకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.

## రూ.50 కోట్లతో

### భక్తుల కోసం స్నానఘట్టాల ఏర్పాటు

మేడారం జాతరకు భారీగా తరలుతున్న జనం

ములుగు, నినాదం:

మేడారం జాతరలో సందడి నెలకొంది. భారీగా ప్రజలు తరలి వస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. మహా జాతరకు మరోమూడు రోజుల వ్యవధే ఉంది. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున మేడారం తరలివస్తు న్నారు. మహా జాతరను తలపించేలా ప్రధాన కూడళ్లు, గద్దెలు, జంపన్నవాగు స్నాన ఘట్టాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు,

2 వివరాలు

## హిందూ బాలికపై మతమార్పిడికి ఒత్తిడి

ఐదుగురు ముస్లిం బాలికలపై కేసు

ఉత్తరప్రదేశ్‌లోని మోరాదాబాద్ జిల్లాలో ఘటన



లక్నో,జనవరి24(నినాదం):

ఉత్తరప్రదేశ్‌లోని మోరాదాబాద్ జిల్లా బిలారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు మైనర్ ముస్లిం బాలికలపై కేసు నమోదు అయింది. హిందూ బాలికను బురఖా ధరించమని బలవంతం చేసినట్లు, అలాగే ఆమెను మతం మారాలని ఒత్తిడి చేసినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు.

- సిఎం రేవంత్‌పై కెటిఆర్ అనుచిత భాష
- మతితప్పి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత
- మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామన్న పొంగులేటి

2 వివరాలు

# అందరి బాగోతాలను బయట పెడతాం



- ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్లల్లో అక్రమాల గుర్తింపు
- త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్
- ధరణి పోర్టల్ లొసుగుల వల్లే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు
- 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు
- ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్, జనవరి24 (నినాదం):

ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాధమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు.ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో

▸▸తరువాయి 2లో..

# ప్రతి పేదవాడికి మేలు చేయాలన్నదే సర్కారు లక్ష్యం

- ప్రతి పేదోడి సొంతింటి కలను నెరవేర్చుతున్నాం
- అభివృద్ధి సంక్షేమంలో వెనుకడుగు వేయలేదు
- మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

2



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

ప్రతి పేదవానికి మేలు జరగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ కూడలిలో 6 కోట్లతో చేపట్టనున్న కూడళ్ళ అభివృద్ధి, షాపింగ్ కాంప్లె క్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

## సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- కాంగ్రెస్, బీఆరఎస్ ఇద్దరూ దోపిడీ దారులే
- ఉమమడి ఏపిని మించి సింగరేణి గనుల దోపిడీ
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

కాంగ్రెస్, బీఆరఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.



2 వివరాలు

## ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదు

- కెసిఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా
- సూత్రధారులను, పాత్రధారులను బయటకు లాగుతాం
- మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టీకరణ

# సింగరేణిపై దుష్ప్రచారం.. కట్టుకథలు

- సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే
- ఎవరి ప్రయోజనం కోసం...ఎవరు చేస్తున్నారు
- ఒకరు కథనం..మరొకరు లేఖ...ఇంకొకరు విచారణ
- వీరికి ఉన్న సబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి
- సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం
- అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క





## తెలంగాణ జాగృతి సింహ గర్జన

2 వివరాలు

- స్థానిక ఎన్నికల బరిలో దిగేలా మాస్టర్ ప్లాన్
- ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు పై పోటీ

హైదరాబాద్, నినాదం: రాజకీయంగా బలపడడానికి అసవరమైన రీతిలో జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు అవసరమైన విధంగా పునాదులు వేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో నిలబడాలన్న దిశగా వ్యూహం వేస్తున్నట్లు తెలుస్తోంది.

# నగరిలో సీఎం చంద్రబాబు పర్యటన

## 5 వేల ఎకరాల్లో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటుకు హామీ.. కృష్ణాజలాలను తరలించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వినతి

**నగరి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు విస్తృత పర్యటన చేపట్టారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నగరి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ పరికరాలను అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులను అభినందించారు. ఆ తర్వాత స్టాల్స్‌ను సందర్శించిన సీఎం.. ప్రకృతి వ్యవసాయం విషయంలో అధికారులను ప్రశ్నించారు.**

**చిత్తూరు,జనవరి24 (నినాదం):**



వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరికి 5000 ఎకరాలతో ఎకనమిక క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సోమశిల నుంచి స్వర్ణముఖి ప్రాజెక్టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గానికి కృష్ణమ్మ నది నీటిని తీసుకురావాలని కోరారు. తాగునీటిలో రంగు కలుస్తున్న సమస్య ఉందని, దానికి త్వరితగతిన పరిష్కారం చూపాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని.. అది మన జీవన విధానంగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నగరిలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవలో పాల్గొని సమస్య



లను పరిష్కరించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వచ్ఛాంధ్రను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన లెగసీ వేస్ట్‌ను ఏడాదిన్నరలో పూర్తిగా తొలగించామని చంద్రబాబు తెలిపారు.

పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖపట్నం, గుంటూరులో ఇప్పటికే ప్లాంట్లు పనిచేస్తున్నా యన్నారు. రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులోనూ నూతన ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలు తయారుచేసిన కంపోస్ట్‌ను రైతులకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

చెడు ఆలోచనలతో నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశామని, స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని సీఎం అన్నారు. రానున్న ఐదేళ్లలోనే ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండేలా స్వచ్ఛాంధ్రను తీర్చిదిద్దుతామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏడాది నుంచి ఉద్యమంగా స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్రను నడిపిస్తున్నామని చెప్పారు. మార్చి నాటికి 1.12 కోట్ల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. 2018లో ఆంధ్రప్రదేశ్‌ను ఓడీఎఫ్ గా నిలబెట్టామని, ఇప్పుడు ఓడీఎఫ్ ప్లస్ దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.



# అమరావతి మాస్టర్ ప్లాన్

## టెండర్ నోటిఫికేషన్ జారీ

**అమరావతి, జనవరి 24 (నినాదం)**

అమరావతి రాజధానికి అంతర్జాతీయ విమానాశ్రయం, వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ సిటీ కోసం రెండో విడత భూసమీకరణ ప్రారంభమైన దృష్ట్యా సమీకృత మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం అనుభవం కలిగిన కన్సల్టెంట్ నియామకానికి అంతర్జాతీయంగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ప్రక్రియ ప్రారంభించి.. ఫిబ్రవరి 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు గడువుగా నిర్ణయించింది. ఈ నెల 28న సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రీ–ప్రపోజల్ భేటీ నిర్వహించనుంది.

# పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలి: హోంమంత్రి అనిత

**కశింకోట, జనవరి 24 (నినాదం)**



అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తేగాడ మోడల్ స్కూల్‌లో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానం కావాలని విద్యార్థులు కోరగా.. ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులతో కలిసి హోంమంత్రి కేక్ కట్ చేశారు. చిన్న పొరపాట్ల వల్ల విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేశ్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు.

# చంద్రబాబు నగరి టూర్‌పై రోజా సెటైర్లు



**నగరి, జనవరి 24 (నినాదం)**

సీఎం చంద్రబాబు నాయుడు నగరి టూర్‌పై మాజీ మంత్రి రోజా సెటైర్లు వేశారు. సీఎం చంద్రబాబు చెబుతున్న అబద్ధాలు వినలేక ప్రజలు పారిపోయారని ఆమె ఎద్దేవా చేశారు. నగరిలో టీడీపీ ఎమ్మెల్యే చేసింది శూన్యమని విమర్శించారు. కల్యాణమండపం, సబ్ స్టేషన్, పాలిటెక్నిక్ కాలేజీ, పార్కు, షాదీ మహల్ అన్నీ తామే కట్టామని చెప్పారు. పేదవారికి ఇళ్లతో సహ తామే ఇచ్చామని తెలిపారు. చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు కాబట్టి టెక్స్‌టైల్ పార్క్ పెడతామంటారన్నారు. నగరి నియోజకవర్గానికి ఉపయోగపడేది ఒక్కటీ లేదదని రోజా వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మామిడి రైతులను సర్వ నాశనం చేశారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి ఇప్పటివరకూ ఇవ్వలేదని, సూపర్ సిక్స్ ఎలా సక్సెస్ అయిందన్నారు. మహిళలకు ఆడబిడ్డ నిధి ఇస్తామని చెప్పారని, ఈ స్కీమ్‌ను కూడా ఎగ్గొట్టారని విమర్శించారు. తల్లికి వందనం పేరుతో పంగనామం పెట్టారని ఎద్దేవా చేశారు.



# మెడికల్ సూపర్ స్పెషాలిటీలో జిల్లా వాసికి 16వ ర్యాంక్

**అమరావతి, జనవరి 24 (నినాదం)**

అన్నమయ్య జిల్లా కుర్రాడికి మెడికల్ నీట్ సూపర్ స్పెషాలిటీ లో 16వ జాతీయ ర్యాంకు వచ్చింది. అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం చిన్నకమ్మ పల్లెకు చెందిన ఎం.వి.సాయి చరణ్ మెడికల్ నీట్ సూపర్ స్పెషాలిటీ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అర్హత పరీక్షలో 16 వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. గతంలో ఇతను పోస్ట్ గ్రాడ్యుయేషన్ నీట్ లో జాతీయ స్థాయిలో 251 వ ర్యాంకును సాధించి ఢిల్లీలో రామ్ మనోహర లోహియ వైద్య శాలలో జనరల్ సర్జరీ వద్ద పీజీని పూర్తి చేసినట్లు తెలిపారు. సాయి చరణ్ తల్లి లీలావతి గృహిణి గాను, తండ్రి వెంకటేశ్వరరావు కె.వి పల్లి మండలం జిల్లెలమందలో ఉన్న వైద్యశాలలో బహుళార్ధ సాధక ఆరోగ్య విస్తరణ అధికారిగా ఉన్నారు. ఈ సందర్భంగా యం.వి.సాయి చరణ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ గ్యాస్ట్రో ఎంట్రాలజీ కోర్సు పూర్తి చేసి, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నదే తమ ఆశయంగా పెట్టుకున్నామని తమ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ర్యాంకు సాధించిన ఎం.వి.సాయిచరణ్ ను స్నేహితులు, బంధువులు, అన్నదమ్ములు అభినందించారు.

# చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి

## ఆ దిశగా ప్రభుత్వం అడుగులు

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**చిత్తూరు,జనవరి24 (నినాదం)**

ఏడాది క్రితం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిని ప్రజలు ఆచరించేలా ఉద్యమంగా తీసుకుని వెళుతున్నామని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. చెడు ఆలోచనలతో నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశాం. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తాం. చెత్త నుంచి కరెంట్ తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయి. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నాం. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్‌గా తయారు చేశాం. ఇప్పుడు ఓడిఎఫ్ ప్లస్ దిశగా వెళ్తున్నామని చంద్రబాబు అన్నారు.

# కేవలం సినీ గ్లామర్‌తో విజయం సాధించలేరు

## రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి

## అందరిని మించిన గ్లామర్ ప్రధాని మోడీది

## కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

**విశాఖపట్టణం, జనవరి 24 (నినాదం)**



సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

మరోవైపు, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్‌పై ఉన్న ఆర్థిక భారం తగ్గించేందుకే బలగాల ఉపసంహరణ జరిగిందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించనున్నారని, అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..



# తిరుమల.. సర్వదర్శనానికి 24 గంటలు

## శ్రీవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు

## భక్తులతో నిండిపోయిన అన్ని కంపార్టుమెంట్లు

## నిన్న స్వామిని దర్శించుకున్న 69,726 మంది భక్తులు

**అమరావతి, జనవరి 24 (నినాదం)**

కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కొలువుదీరిన పుణ్యక్షేత్రం తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో తిరుమల జనసంద్రంగా మారింది. కొండపై ఉన్న అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. మరోవైపు, స్వామి వారిని నిన్న 69,726 మంది భక్తులు దర్శించుకున్నారు. మొత్తం 27,832 మంది తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల రూ. 4.12 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది.

# పోలీసు శాఖ పూర్తిగా నిర్వీర్యం

## రెడ్‌బుక్ అరాచకాల వల్లే ఏపీకి పెట్టుబడులు రాలేదన్న శైలజానాథ్

## దావోస్ వెళ్లి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారని ఎద్దేవా

**అమరావతి, జనవరి 24 (నినాదం)**



రాష్ట్రంలో రెడ్‌బుక్ అరాచకాల వల్లే ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రావడం లేదని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తీవ్ర విమర్శలు చేశారు. రెడ్‌బుక్‌లో జనసేన నేతల పేర్లు కూడా ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే, ఎల్లో మీడియా సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ లకు భజన చేస్తోందంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి అబద్ధాలను ప్రజలు ఇప్పుడు స్పష్టంగా గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన సాకే శైలజానాథ్... సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనపై తీవ్రంగా స్పందించారు. దావోస్ వెళ్లి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారని, అప్పు చేసి పప్పుకూడు తిన్నట్లుగా చంద్రబాబు పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. స్పెషల్ ఫ్లైట్లలో వెళ్లి రావడం తప్ప దావోస్ పర్యటనలో చంద్రబాబు సాధించింది ఏమీ లేదని విమర్శించారు. ట్రంప్‌తో ఫోటో దిగేందుకు చంద్రబాబు ప్రయత్నించారని, ప్రజలను మభ్యపెట్టేందుకు మరోసారి డబ్బా కొట్టేందుకు సిద్ధమవుతున్నారని ఎద్దేవా చేశారు. అందరినీ ట్రంప్ భయపెడితే, చంద్రబాబుతో ఫొటో దిగేందుకు మాత్రం ట్రంప్ భయపడ్డారట అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను రెడ్‌బుక్ ద్వారా పూర్తిగా నాశనం చేశారని సాకే శైలజానాథ్ ఆరోపించారు. రెడ్‌బుక్ అరాచకాల కారణంగానే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని స్పష్టం చేశారు.


దావోస్ నుంచి జీరోలుగా తిరిగి వచ్చామని చంద్రబాబు, లోకేశ్ బహిరంగంగా అంగీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు ఎమర్జెన్సీ తరహా పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పడం మానుకోవాలని చంద్రబాబుకు హితవు పలికారు. వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పరుగులు పెట్టాయని పేర్కొన్న సాకే శైలజానాథ్, చంద్రబాబుకు అసలు బ్రాండ్ అనేదే లేదన్నారు. సోషల్ మీడియాలో లైక్ లేదా కామెంట్ చేసినా ప్రభుత్వం సహించలేకపోతోందని విమర్శించారు. కూటమి పాలనలో పోలీసు శాఖ పూర్తిగా నిర్వీర్యం అయిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# అమరావతిపై చర్చకు రండి!

## ఏబీ వెంకటేశ్వరరావుకు బొలిశెట్టి సవాల్

## తన పోరాటం పర్యావరణం కోసమే తప్ప రాజకీయాలకు కాదని స్పష్టీకరణ

**అమరావతి, జనవరి 24 (నినాదం)**




అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు, జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఏబీ వెంకటేశ్వరరావు తనపై చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ బొలిశెట్టి సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. తన పోరాటం రాజకీయాల కోసం కాదని, కేవలం పర్యావరణ పరిరక్షణ కోసమేనని స్పష్టం చేస్తూ, అమరావతి అంశంపై బహిరంగ చర్చకు రావాలని ఏబీకి సవాల్ విసిరారు. ఏబీ వెంకటేశ్వరరావు తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యాలతో నిండి ఉన్నాయని బొలిశెట్టి మండిపడ్డారు. వైసీపీ ప్రోద్బలంతో తాను అమరావతిపై కేసులు వేశాననడానికి ఆధారాలు ఉన్నాయా అని నిలదీశారు. తాను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT)లో కేసులు వేసింది 2015–17 మధ్య కాలంలో అని, అప్పుడు వైసీపీ అధికారంలోనే లేదని గుర్తుచేశారు. వాయిదా కోసం రూ.20 లక్షలు తీసుకున్నానన్న ఆరోపణకు సాక్ష్యం చూపాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి, అప్పటి టీడీపీ ప్రభుత్వం పర్యావరణ అనుమతుల విషయంలో నిబంధనలను అతిక్రమించిందని, 1.5 లక్షల చదరపు మీటర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతికి బదులుగా రాష్ట్ర స్థాయి కమిటీతో సరిపెట్టిందని ఆరోపించారు.తాను ఎన్జీటీలో కేసు వేయడమనేది రాజధానిని అడ్డుకోవడానికి కాదని, అప్పటి ప్రభుత్వం స్వయంగా ఇచ్చిన పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక (EIA)లోని అంశాలనే అమలు చేయాలని కోరడానికేనని బొలిశెట్టి వివరించారు. కృష్ణా నది వరద మైదానాలను, కొండవీటి వాగును కాపాడాలని ఎన్జీటీ ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. తాను విశాఖ వాసినైనప్పటికీ అక్కడ రాజధాని వద్దని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ, తనది ప్రాంతాలకతీతమైన పర్యావరణ పోరాటమని స్పష్టం చేశారు. టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల తప్పులను వ్యతిరేకించానని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం తప్పు చేసినా ప్రకృతి సంపదను కాపాడటానికి ఎదిరిస్తానని ఉద్ఘాటించారు.ఈ క్రమంలో ఏబీ వెంకటేశ్వరరావుపై వ్యక్తిగత విమర్శలు కూడా చేసిన బొలిశెట్టి, ఆయన సర్వీసులో ఉన్నప్పుడు జరిగిన అవకతవకలను బయటపెడతానని హెచ్చరించారు. అమరావతిపై చర్చకు వచ్చే ముందు దాని చరిత్ర, పర్యావరణ నివేదికలు, ఎన్జీటీ తీర్పులను అధ్యయనం చేయాలని సూచిస్తూ, ఆ పత్రాలను తన పోస్ట్‌కు జతచేశారు. సమయం, వేదిక మీరే ఎంచుకోవాలని, పార్టీలకు అతీతంగా పర్యావరణ పరిరక్షణ కోసం నిజాలు మాట్లాడదాం రండి అంటూ ఏబీకి బహిరంగ చర్చకు సవాల్ విసిరారు.

# అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకలు

## బాధ్యులైన ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు

**కాకినాడ, జనవరి 24 (నినాదం)**



అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకల వ్యవహారంపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన ఉన్నతాధికారులు ఈ వ్యవహారానికి సంబంధించి ఇద్దరు దేవస్థానం ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ప్రసాదం బుట్టలపై ఎలుకలు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు త్రిమూర్తులు, రాజు అనే ఇద్దరినీ విధుల నుంచి తొలగించారు. అంతేకాకుండా ప్రసాదం కౌంటర్లోకి ఎలుకలు చొరబడకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు అధికారులు. కౌంటర్‌పై నుంచీ ఎలుకలు ప్రవేశించకుండా సీలింగ్ కూడా నిర్మించాలని నిర్ణయించారు. అన్నవరం దేవస్థానంలో భక్తులకు విక్రయించే ప్రసాదాల విషయమై ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ప్రసాదాలు విక్రయించే బుట్టల్లో యథేచ్ఛగా ఎలుకలు తిరుగుతున్నా.. ఆలయ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోని పరిస్థితి ఉందని భక్తులు ఆరోపించారు.. ఇటీవల కొందరు భక్తులు అన్నవరం హైవేపై ప్రసాదాలు కొనుగోలు చేస్తూ.. ఈ విషయమై ప్రశ్నించగా సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రతిస్పందించారు. ఈ వ్యవహారంపై అధికారులు నష్ట నివారణ చర్యలు చేపట్టారు.

# బాలికల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలి




## మంత్రి కందుల దుర్గేశ్

### వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాలని వ్యాఖ్య

**నిడదవోలు, జనవరి 24 (నినాదం)**

వారి భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరిక సమాజంలో బాలికల భద్రత, వారి చదువు, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నిడదవోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ బాలికా దినోత్సవం' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడపిల్లలను కేవలం కాపాడుకోవడమే కాదు, వారిని ఉన్నత విద్యావంతులుగా, ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులు, సమాజం అందరిపైనా ఉందన్నారు.

# సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన 150 తాబేళ్లు

**వజ్రపుకొత్తూరు, జనవరి 24 (నినాదం)**



శ్రీకాకుళం జిల్లాలో సముద్ర తీరానికి ఆలివ్ రిడ్లే తాబేళ్ల కళేబరాలు కొట్టుకువచ్చాయి. వజ్రపు కొత్తూరు మండలం డోకుల పాడు సముద్రతీరం వద్ద వీటిని గుర్తించారు. సుమారు 150 తాబేళ్లు కొట్టుకువచ్చాయి. చనిపోయిన తాబేళ్లను స్నేహ కళా మండలి ఆధ్వర్యంలో పూడ్చివేశారు.

## తల్లిదండ్రులూ.. తస్మాత్ జాగ్రత్త !

సంపాదకీయం

భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరితేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానంతో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోట□ల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా..బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వ□త్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు. భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవనరులను అభివ□ద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ వి□డియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు. అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకి స్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆట స్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. చురుకుగా, రాటులేదలే కపోతున్నారు. పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల వి□ద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరి తనాలతో నిండిపోతోంది. తరగతి గది, బడి వాతావరణమంతా యాంత్రికంగా మారింది. పుస్తకాలూ చదవకుండా, గ్రంథపఠనం లేకుండా, పరిసరాల పై అవగాహన లకుండా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా చదివేసి పట్టాలు పుచ్చుకుంటున్నారు. మన తినే అన్నం ఏ ధాన్యం ద్వారా వస్తుందో కూడా తెలియడం లేదు. పాలు ఎలా వస్తాయో తెలియడం లేదు. సెల్‌ఫోన్ పిచ్చిలో పడి మనిషికి మనిషికీ మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారు. నిజానికీ దేశంలోని పిల్లలందరికీ విజ్ఞానం దక్కాలి. వాళ్ల సామర్థ్యాలన్నీ వెలికి రావాలి. వారి మేధస్సుకు పదును పెట్టాలి. ఇవన్నీ కూడా పాఠశాలలో బోధనా తీరుతో..అదికూడా మన ప్రాచీన పద్ధతుల ద్వారానే సాధ్యం అవుతుంది. దీనికి ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత. పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలకు విద్యావ్యవస్థ బలయిపోతోంది. చిన్ననాటి నుంచే కులాల కుంపట్లను రాజేస్తున్నాం. ఇక కులరహిత సమాజం ఎక్కడ పోతుందన్న ఆలోచన చేయడం లేదు. మనం మన పిల్లలకు కావలసిందంతా ఇస్తున్నామనుకుంటున్నాం. విస□్తత ప్రపంచాన్ని వారి ముందు తెరిచి పెడుతున్నామనుకుంటున్నాం.కానీ అది ఎలాంటి విపరిణామాలకు దారితీస్తున్నదో గ్రహిచడం లేదు. నగరాల్లో ఉన్న సెంట్రల్ సిలబస్, కేంబ్రిడ్జ్ వంటి స్కూళ్లతో పోల్చుకుంటే ఇప్పటికీ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కొంత జనరలం నాలెడ్జ్ అబ్బుతోంది. సెల్‌ఫోన్ కారణంగా మన పిల్లలు మానసిక రుగ్మతకు లోనవుతున్నారు. దీనికితోడు పిజ్జాలు, బర్గర్లు, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటి చెత్త తిండి వల్ల ఊబకాయం పెరిగి అనేక రకాల రోగాలు చేరుతున్నాయి. టీనేజర్లలో ఆత్మహత్యా ప్రయత్నాలు పెరిగాయి. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ముగ్గురు బిడ్డల్లో ఒకరికి కంటి సమస్య తలెత్తు తోంది. ఒకరకంగా ఇదంతా మనం తెచ్చిపెట్టుకున్న సమస్య. ఎక్కువ కాలం ఫోన్లపై గడపడం, బ్లూ లైట్లు, నిద్ర లేమి, ఆటల కొరత ఇవన్నీ మనం కోరి తెచ్చుకొన్న ఉపద్రవాలు. కంటి జబ్బులతో ఇది ఆగడం లేదు. ఈ ఫోన్ల పుణ్యమా అని మన పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారు. హింసాత్మకంగా మారుతున్నారు. పోర్న్ వీడియోలకు బానిసలవుతున్నారు. వారి ప్రవర్తనలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే మన చంటిపిల్లలు కూడా ఫోన్లకు అతుక్కుపోతున్నారు. కిటికీ లోంచి బయటికి చూడ్డం లేదు. అక్కడ వారికే కొత్త లోకమూ కనపడ్డం లేదు. విచిత్రంగా పసిబిడ్డలకు కూడా ప్రపంచం మూసుకుపోతోంది. ఇంతకంటే విషాదం మరోటి ఉండదు. కోవిడ్ రోజుల్లో మనం చెప్పిన ఆన్‌లైన్ పాఠాలు కూడా వారిని మరింతగా ఫోన్లకు బానిసల్ని చేశాయి. మనకు తెలియకుండానే మన పిల్లలు మానసికంగా బలహీనులై పోయారు. టెక్నాలజీ ఏదో గొప్పదనీ, దీన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకందించాలనీ మనమనుకుంటే అది పిల్లల్ని బడికి, కుటుంబానికి, చివరకు స్వతంత్ర ఆలోచనలకు కూడా దూరం చేసింది. ఇప్పుడు కోవిడ్ లేదు. అయినా సెల్ ఫోన్ల జాడ్యం మాత్రం కొనసాగుతోంది. దీనికి దూరం చేయడం కోసం పిల్లల్లో మానసిక పరివర్తనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. సమతు ఆహారం ఇవ్వాలి. వ్యాయామం, నడకను ప్రోత్సహించాలి. ఇలా మనమంతా మన ప్రాచీన అలవాట్లను ముందుకు తెచ్చుకుంటే తప్ప మనుగడ సాగించడం కష్టం. తల్లిదండ్రులు ఈ బిజీ లైఫ్‌లో పిల్లల మనుగడ గురించి ఆలోచించడం లేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాఠశాలల్లో వ్యాపారధోరణి పెరిగింది. అందుకే మనమే మారాలి. పిల్లల కోసం సమయం కేటాయించాలి. ఇంటినుంచే మార్పు రావాలి.

# చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

### కెనడాను హెచ్చరించిన ట్రంప్

**నినాదం, న్యూఢిల్లీ**

మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్న్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గు చూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ వి□డియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడా, అమెరికాల మధ్య కొంత కాలంగా అసలేమాత్రం పొసగని విషయం తెలిసిందే. ఇక దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ఎడం మరింత పెరిగింది. ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వ తీరును కెనడా ప్రధాని కార్నీ ఎండగట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ నియమాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోందని అన్నారు. దీంతో, ట్రంప్ కూడా అంతే ఘాటుగా స్పందించారు. ఇంతకాలం అమెరికా ఇచ్చే అనేక ఉచితాలను అనుభవించిన కెనడా కాస్తంత క□తజ్ఞతతో మసులుకోవాలని అన్నారు. కానీ వారిలో క□తజ్ఞత కనిపించట్లేదని అసంత□ప్తి వ్యక్తం చేశారు. తను ప్రతిపాదించిన గో□ల్డెన్ డోమ్‌తో కెనడాకు కూడా రక్షణ లభిస్తుందని అన్నారు. మిసైల్ దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా ప్రభుత్వం గతేడాది తొలిసారిగా ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ ఏర్పాటు చేసుకున్న ఐరోన్ డోమ్ వ్యవస్థ స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మొదట్లో దీన్ని ఐరన్ డోమ్ ఆఫ్ అమెరికాగా వి□డియాలో పేర్కొన్నప్పటికీ ఆ తరువాత ప్రభుత్వం గో□ల్డెన్ డోమ్‌గా పేరు మార్చింది. ఇందుకు అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కెనడా ప్రభుత్వం భరిస్తే ఆ దేశానికి రక్షణ కల్పిస్తామని తెలిపింది.

### డోనాల్డ్ ట్రప్ నిర్ణయాలతో మార్కెట్లలో అనిశ్చితి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. దీంతో, వీటికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతూ ధరలు చుక్కలనంటుతున్నాయి. అన్ని దేశాల్లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. భారత్‌లో గురువారం తగ్గినట్టే తగ్గిన ధరలు శుక్రవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం రూ.2800 మేర, కిలో వెండి రూ.20 వేల మేర పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,720గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,46,410 వద్ద కొనసాగు తోంది. విజయవాడ, వైజాగ్‌లల్లో కూడా ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ముంబైలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం అత్యల్పంగా రూ.1,54,320 వద్ద ట్రేడవుతోంది. నగరంలో వెండి ధరలు కూడా శుక్రవారం అమాంతం పెరిగాయి. ప్రస్తుతం కిలో వెండి రూ.3.60 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ధరలు తారస్థాయికి చేరుకున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం స్పాట్ ధర 4,989 డాలర్లు చేరింది. ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద తచ్చాడుతోంది. అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్‌పై ట్రంప్ మరోమారు విమర్శలు గుప్పించడంతో మార్కెట్ సెంటీమెంట్ దెబ్బతింది. దీంతో, ప్రభుత్వ బాండ్స్, కరెన్సీలను కాదనుకుంటున్న ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. ఫలితంగా ధరలు ఊహించని రీతిలో పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇక పారిశ్రామికంగా ఉపయోగించే వెండి ధరల్లో పెరుగుదల బంగారాన్ని మించి పోతోంది. గత 12 నెలల్లో సిల్వర్ ధరలు 200 శాతం మేర పెరగ్గా బంగారం ధరలు 80 శాతం మేర పెరిగాయి.



### అమెరికాను కుదిపేస్తున్నమంచు తుఫాన్

4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు వెల్లడి

వాషింగ్టన్,జనవరి24(ఆరఎనఎ): అమెరికాను భారీ మంచు తుపానుతాకింది. దీంతో పలు రాష్టాల్లో□ భారీస్థాయిలో మంచు, వర్షంతో పాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం టెక్సాస్, ఓక్లహోమాపై మంచు తుపాను పంజా విసురుతోంది. మంచు తుపాను కారణంగా అమెరికాలోని 20 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభావితం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఈ భీకర తుపాను కారణంగా పలు రాష్ట□ల్లో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. శనివారం నాటి 3,200 విమాన సర్వీసులు, ఆదివారం నాటి 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు సైలట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫె□్లటఅవేర్ వెల్లడించింది. ముస్ముందు ఈ పరిస్థితి మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉండడంతో పెద్దసంఖ్యలో రవాణా సర్వీసులకు అంతరాయం కలగొచ్చని అంచనా వేసింది. వాతావరణ హెచ్చరికలతో అమెరికాలోని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సస్, ఆర్కాన్సాస్, జార్జియా, మిసిసిపి సహా పలు రాష్ట□లు ఎమర్జెన్సీ విధించాయి. మిసిసిపి, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట□ల్లోనూ ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని.. మిస్సోరి, ఇల్లినోయిాలలోనూ భారీ మంచు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని, వాహనదారులు మంచులోనే చిక్కుకుపోయే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.



## ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదు

కెసిఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా

సూత్రధారులను, పాత్రధారులను బయటకు లాగుతాం

మంత్రి జూపల్లి స్పష్టీకరణ

హైదరాబాద్ : ఫోన్‌ట్యాపింగ్ కేసులో దోషులను కఠినంగా శిక్షపడేలా చూస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్క□తిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి క□ష్ణారావు తెలిపారు. ఈ వ్యవహారంలో ఎవ్వరినీ వదిలి పెట్టమని స్పష్టంచేశారు. ఫోన్‌ట్యాపింగ్ అనేది చాలా దుర్మార్గమని.. దానిని రాజకీయ కక్ష్య అని అనడం సరికాదని ఆయన అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆయన వి□డియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో దర్యాప్తు జరుగుతుందని స్పష్టం చేశారు. ఫోన్‌ట్యాపింగ్ లో పాత్రధారులెవరో, సూత్రధారులెవరో తెలియాల్సి ఉందన్న మంత్రి.. దీనిని దిగజారుడు తనమే అంటారని చెప్పుకొచ్చారు. ప్రజాధనంతో నడిచేది విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా? దర్యాప్తు జరిపించవద్దా.? అని ప్రశ్నించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామని మంత్రి జూపల్లి తెలిపారు. ఫోన్.. ట్యాపింగ్ అవుతుందని వి.ప్రకాశ్ అనే వ్యక్తి ఆరోజే చెప్పారని ప్రస్తావించారు. ఆరఎస్.ప్రవీణ్ కుమార్ కూడా ఫోన్‌ట్యాపింగ్ అయిందని గతంలో మాట్లాడారని గుర్తుచేశారు. ఐఏఎస్ అధికారులు ఆకునూరి మురళి సైతం ఈ అంశం గురించి మాట్లాడారని చెప్పుకొచ్చారు. మాజీ గవర్నర్ తమిళసై ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని చెప్పారని ప్రస్తావించారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరి కొందరి ఫోన్లు ట్యాపింగ్ అయ్యుండొచ్చని ఒప్పుకున్నారని జూపల్లి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నది ప్రజల సమస్యలు పరిష్కారం కోసమేనని స్పష్టం చేశారు. కెటీఆర్‌కు 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని.. నేరస్థులుగా పరిగణించలేదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సాక్షిగా సమాచారం కోసమే పోలీసులు కేటీఆర్‌ను విచారణకు పిలిచారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో పాటు కీలక పాత్ర పోషించిన కోదండరామ్‌నూ గతంలో అక్రమంగా అరెస్ట్ చేశారని వెల్లడించారు. చట్టం ప్రకారం నోటీసులిచ్చి పోలీసులు విచారిస్తారని చెప్పారు. చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాకు ఎందుకు వెళ్లిపోయారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు వచ్చారని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు రావడానికి చాలా కారణాలున్నాయని చెప్పారు. పార్టీలకు అతీతంగా అందరూ విచారణకు వచ్చారని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

### నుమాయిష్‌కు రాకండి : అగ్నిప్రమాదంతో సజ్జన్నార్ సూచన

హైదరాబాద్ :

నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని ద□ష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫలోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

## సింగరేణపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**కాంగరెస్, బిఆరఎస్ ఇద్దరూ దోపిడీ దారులే**
**ఉమమడి ఎపిని మించి సింగరేణి గనుల దోపిడీ**
**మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్**

హైదరాబాద్ :

కాంగ్రెస్, బీఆరఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. విడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆరఎస్ లేఖ రాస్తే.. బీఆరఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆరఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. 'రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆరఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం వి□రు బయటపెడితే.. వి□ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తర్వాత సింగరేణి బాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది' అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతున్నారు. విచారణకు పిలిచామని సీపీ సజ్జనార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, కేసీఆర్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లీన్ చిట్ ఇస్తోందా? కేటీఆర్, హరీశ్‌రావులతో సహా అందరినీ సాక్షిగా పిలిస్తే.. అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు? ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి? సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లే. ఇప్పటికైనా సిట్‌కు స్వేచ్ఛనివ్వాలి. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుంది. ప్రజలను దోచుకున్న కేసులన్నీ కేసీఆర్ కుటుంబానికి లొట్టపీసు కేసుల్లాగే కనిపిస్తాయి. ఎన్ని అరాచకాలు, అవినీతి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏవి□ చేయలేదనే ధీమా కేసీఆర్ కుటుంబంలో ఉందని విమర్శించారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో నన్ను విచారణకు పిలిచి నా ఫోన్ ట్యాప్ అయ్యిందని, మావోయిస్టు జాబితాలో నా పేరును చేర్చారని చెప్పారు. మరి అందుకు కారకులైన వారిపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?. కాంగ్రెస్ స్కాంలు బయటపడుతున్నప్పుడల్లా ఫోన్ ట్యాపింగ్ కేసుతో డ్రామాలాడుతున్నారు. కేటీఆర్ పెద్ద నిజాయతీపరుడిలా మాట్లాడుతున్నారు. ఎన్ని కుటుంబాలను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో తెలియదా? నిజామ్ అరాచకాలను మరువలేదు.. నీ అరాచకాలను కూడా మర్చిపోలేం. కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్.. నా ఛాలెంజ్‌కు సిద్ధమా? దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే దమ్ముందా? మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతో పాటు బీఆరఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నంబర్లను చేర్చింది నిజం కాదా? ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా? ఇంకా సిగ్గులేకుండా దేశ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేశామని చెబుతారా? నేను సవాల్ విసిరితే లీగల్ నోటీసులంటూ డ్రామాలాడతారు. పోనీ ఆ లీగల్ నోటీసులకైనా కట్టుబడి ముందుకు సాగుతారా? అంటే.. మధ్యలోనే పారిపోతారు' అని కేంద్ర మంత్రి ఎద్దేవా చేశారు. 'రోహింగ్యాలు 2014కు ముందే పాతబస్తీలోకి అక్రమంగా ప్రవేశించారు. వారికి రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చింది కాంగ్రెస్, బీఆరఎస్ పాలకులే. బీఆరఎస్ పాలనలో నాటి హోంమంత్రి.. వారికి ఇళ్లు మంజూరు చేసి మద్దతిచ్చారు. రాష్ట్ర పాలకులే ఓటు బ్యాంకు కోసం రోహింగ్యాలకు వంతపాడుతుంటే.. శాంతిభద్రతలను కాపాడేదెవరని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.



## అమెరికాలో దారుణ ఘటన

**కుటుంబ తగాదాలతో నరమేథం**
**భారత సంతతి వ్యక్తి కాల్పుల్లో భార్య మరో ముగ్గురు హతం**

న్యూయార్క్, నినాదం:

అమెరికాలో భారత సంతతికి చెందిన నలుగురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. కుటుంబ తగాదాల వల్ల ఓ వ్యక్తి తన భార్యతో పాటు బంధువులను కాల్చి చంపాడు. జార్జియాలోని లారెన్స్‌విల్లే నగరంలో అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటనకు సంబంధించి విజయ్ కుమార్ (51)ను పోలీసులు అరెస్టు చేశారు. వి□డియా కథనాల ప్రకారం.. కాల్పుల విషయం పోలీసులకు ఫోన్‌కాల్ ద్వారా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా.. అక్కడ నలుగురు భారత సంతతి వ్యక్తులు విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కుటుంబ తగాదాల వల్లే విజయ్‌కుమార్ వారిని కాల్చి చంపాడని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. మ□తులను కుమార్ భార్య వి□ను డోగ్రా (43), బంధువులు గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (33), హరీష్ చందర్(38)గా గుర్తించారు. కాల్పుల సమయంలో ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఆత్మరక్షణ కోసం వారు ఒక గదిలో దాక్కున్నారని పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు తమకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతోనే.. విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. పిల్లలను సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వివరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఇక, ఈ ఘటనపై అట్లాంటాలోని భారత కాన్సులేట్ జనరల్ దిగ్భ్రా□ంతి వ్యక్తం చేసింది. నిందితుడు అరెస్టయ్యాడని.. మ□తుల కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొంది.

### యధాతథంగా టిహమ్ కార్యాలయం

**ప్రభుత్వ కార్యాలయాల మార్చవద్దన్న సిఎం**
**అమెరికా నుంచి సిఎస్‌కు రేవంత్ ఆదేశాలు**

హైదరాబాద్ :

టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామక□ష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక□ష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

# మటన్ బోటి, గోంగూర..

## ఈ కాంబినేషన్‌తో ఆ సమస్యలన్నీ మటుమాయం

నాన్ వెజ్ ప్రియులు మటన్ బోటిని ఎంతో ఇష్టంగా తింటారు. మేక ప్రేగుల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయని డైటీషియన్లు కూడా చెబుతున్నారు. బోటీలో వీటిలో ఐరన్, జింక్, విటమిన్లు సమృద్ధిగా ఉండి, రక్తహీనతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.. ఇన్ని పోషకాలున్న మటన్ బోటిని చాలా మంది.. ఇష్టంగా వండుకుని తింటారు.. కొందరు బోటిని ఫ్రై, కూర చేసుకుంటారు.. మరికొందరు.. బోటిలో గోంగూర వేసి వండుతారు.. గోంగూర బోటి కూర అనేది తెలుగు రాష్ట్రాలలో బాగా ప్రాచుర్యం పొందిన.. ప్రత్యేకమైన రుచిని అందించే వంటకం.. పుల్లగా.. ఎంతో రుచిగా ఉండే ఈ వంటకాన్ని సులభమైన పద్ధతిలో ఇంట్లోనే తయారు చేసుకోని తినవచ్చు.. ఈ కూర అన్నం, చపాతీ, రోటీలు, అలాగే పలావ్ లేదా బిర్యానీ వంటి వాటితో చాలా అద్భుతంగా ఉంటుంది..



గోంగూర బోటి రెండూ కలపడం వల్ల పోషక విలువలు మరింత పెరుగుతాయి.. గోంగూర బోటి కర్రీలో గోంగూర వల్ల ఐరన్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. బోటిలో ప్రోటీన్లు, జింక్, మెగ్నీషియం ఉండటం వల్ల శక్తినిచ్చి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది, మొత్తంగా ఈ కర్రీ పోషకాలతో నిండి ఉంటుంది, కానీ మితంగా తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..

గోంగూరలో విటమిన్ ఏ, బి, సీ కాంప్లెక్స్, ఐరన్, క్యాల్షియం, ఫోలిక్ యాసిడ్ వంటివి పుష్కలంగా ఉంటాయి.. ఇవి రక్తహీనతను నివారించి, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడతాయి. ఇంకా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కాలేయ పనితీరుకు మద్దతు ఇస్తుంది. బోటి (మటన్ పేగు) లో ప్రోటీన్లు, పొటాషియం, జింక్, మెగ్నీషియం ఉంటాయి.. ఇవి శరీరానికి శక్తినిచ్చి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి..

**గోంగూర బోటి తయారీ విధానం..**

మొదట బోటీని వేడి నీటితో శుభ్రంగా కడిగి, చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ప్రెషర్ కుక్కర్?లో బోటీని పసుపు, ఉప్పు, నీరు కలిపి 3-4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. ఉడికిన బోటీ నుండి నీటిని తీసివేయాలి. తరువాత, రెండు గుప్పెళ్ల శుభ్రం చేసిన గోంగూరను పావు కప్పు నీటితో ఒక పాన్?లో వేసి, మెత్తగా ఉడికే వరకు కుక్ చేసుకోవాలి. గోంగూర ఉడికిన తర్వాత చల్లారనివ్వాలి. ఒక పాన్?లో నూనె వేడిచేసి, ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాలి. పసుపు, ఉప్పు, ఉడికించిన బోటీ ముక్కలు, టమాటా ముక్కలు, కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలిపి ఒక నిమిషం పాటు వేయించుకోవాలి. తరువాత రెండు కప్పుల నీరు పోసి, మూత పెట్టి 5-6 నిమిషాలు ఉడికించాలి. చివరగా, ఉడికించిన గోంగూర మిశ్రమాన్ని చేర్చి, 10 నిమిషాలు ఉడికించి కొత్తిమీరతో గార్నిష్ చేయాలి. ఈ రుచికరమైన గోంగూర బోటి కూరను అన్నం, చపాతీ లేదా రోటీలతో వేడివేడిగా సర్వ్ చేసుకోవచ్చు.

# 30 రోజులు ఈ ఆసనాన్ని వేశారంటే..

వేగంగా మారుతున్న జీవనశైలి, బిజీ బిజీ జీవితంలో చాలా మంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అటువంటి పరిస్థితిలో మీరు మీ రోజును మెరుగుపరుచుకోవాలనుకుంటే..రోజుని యోగాతో ప్రారంభించవచ్చు. యోగాలో అనేక రకాల ఆసనాలు ఉన్నప్పటికీ.. అత్యంత ప్రభావంతమైన యోగాసనం చేయాలనుకుంటే.. సూర్య నమస్కారం చేయవచ్చు. నిజానికి సూర్య నమస్కారం కేవలం యోగాభ్యాసం కాదు. ఇది ఆరోగ్యకరమైన జీవితం వైపు వెళ్ళడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. ఎవరైనా సరే 30 రోజులు నిరంతరం సూర్య నమస్కారం చేస్తే.. శరీరం, మనస్సు, ఆత్మను కొత్త శక్తితో నింపుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ప్రతిరోజూ సూర్య నమస్కారం చేయడం వల్ల బరువు తగ్గడమే కాదు రోగనిరోధక శక్తి కూడా సులభంగా పెరుగుతుంది.





**సూర్య నమస్కారం అంటే ఏమిటి?**
సూర్య నమస్కారం అనేది ఒక విధమైన వ్యాయామం. దీని ద్వారా శరీర కండరాలు ఉత్తేజితమవుతాయి. సూర్య నమస్కారంలో మొత్తం 12 ఆసనాలు ఉన్నాయి. వీటిని చేయడం ద్వారా శరీరం బలంగా మారు తుంది. ఇలా చేయడం వల్ల మానసిక ఏకాగ్రత కూడా పెరుగుతుంది. సూర్య నమస్కారం చేయడం ద్వారా శరీరం సాగదీ యడం, సమతుల్యత, శ్వాస సమతుల్యత ఒకేసారి జరుగుతాయి. సూర్య నమస్కారం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**సూర్య నమస్కారం చేయడం వల్ల కలిగే 10 ప్రయోజనాలు..**

**బరువు వేగంగా తగ్గుతారు**

సూర్య నమస్కారం బరువును వేగంగా తగ్గించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఇది కార్డియో వ్యాయామం లాగా పనిచేస్తుంది. ఒక రౌండ్ సూర్య నమస్కారం చేయడం వల్ల దాదాపు 14 కేలరీలు ఖర్చవుతాయి. కనుక ఎవరైనా రోజూ 12-24 రౌండ్లు సూర్య నమస్కారం చేస్తే శరీర జీవక్రియ పెరుగుతుంది. కొవ్వు వేగంగా కరుగుతుంది.

**శరీరం ధృడంగా**
సూర్య నమస్కారం చేయడం వల్ల శరీరం సరళంగా మారుతుంది. ఇలా చేయడం వల్ల వెన్నెముక, భుజాలు, వీపు, నడుము, కాళ్ళలో సరళత వస్తుంది. 30 రోజుల పాటు నిరంతరం సాధన చేయడం వల్ల శరీరం ధృడంగా మారుతుంది.

**కీళ్ళు బలపడతాయి**
సూర్య నమస్కారం చేయడం వల్ల శరీర కండరాలు మెరుగుపడతాయి. కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఒక నెల పాటు క్రమం తప్పకుండా సూర్య నమస్కారం చేయడం వలన ఆర్థరైటిస్ వంటి కీళ్ల నొప్పులను కూడా తగ్గిస్తుంది.

**జీర్ణక్రియ మెరుగ్గా**
సూర్య నమస్కారం ఉదర కండరాలను మసాజ్ చేస్తుంది. ఇలా చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. సూర్య నమస్కారం గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సూర్య నమస్కారాన్ని 30 రోజులు చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

**మానసిక ఒత్తిడి తగ్గుదల**

ప్రస్తుతం చాలా మంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అటువంటి పరిస్థితిలో సూర్య నమస్కారం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాదు ఒత్తిడి,ఆందోళన , నిరాశను తగ్గిస్తుంది. ఈ ఆసనం వేసే సమయంలో శ్వాస తీసుకోవడంపై దృష్టి పెట్టాలి. ఈ యోగాసనాన్ని వరుసగా 30 రోజులు చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.



**చర్మం ప్రకాశవంతం**

ప్రతిరోజూ క్రమం తప్పకుండా సూర్య నమస్కారం చేస్తే చర్మాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఇలా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడు తుంది. ఇది ముఖంపై మెరుపును తెస్తుంది. చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయ పడుతుంది. మొటిమలు, ముడతల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఏకాగ్రత పెంపు**

సూర్య నమస్కారం చేయడం వల్ల ఏకాగ్రత పెరు గుతుంది. విద్యార్థి, ఉద్యోగులు ఎవరైనాసరే సూర్య నమస్కారం చేయడం వలన మానసిక స్పష్టత, ఏకాగ్రత పెరుగుతుంది. ఇలా చేయ డం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. తద్వారా ఏకాగ్రతతో బాగా చదువుకోవచ్చు. పనులు చేసుకోవచ్చు.

**మహిళలకు మేలు**

సూర్య నమస్కారం మహిళలకు చాలా మంచిది. ఇది హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. రుతుక్రమంలో లోపాలు లేదా పీరియడ్స్? నొప్పులు ఉంటే ప్రతిరోజూ సూర్య నమస్కారం చేయడం వలన ప్రయోజనం ఉంటుంది.

**శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు**
సూర్య నమస్కారాన్ని వరుసగా 30 రోజులు చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చాలా మెరుగుపడుతుంది . ఇలా చేయడం వల్ల శరీరంలోని ఎండోక్రైన్ గ్రంథులు చురుగ్గా పనిచేస్తాయి.

**సూర్య నమస్కారం చేయడానికి సరైన సమయం ఏది?**

సూర్య నమస్కారం చేయడానికి ఉత్తమ సమయం సూర్యోదయ సమయం. అలాగే సాయంత్రం వేళ ప్రశాంతమైన, సౌకర్యవంతమైన సమయంలో కూడా చేయవచ్చు. శక్తి, వశ్యత , సంకోచాన్ని పెంచడానికి ఉదయం 6:00 నుంచి 8:00 గంటల మధ్య యోగా చేయాలి. లేదా సాయంత్రం 4:00 గంటల నుంచి 6:00 గంటల వరకు యోగా చేయవచ్చు. సూర్య నమస్కారం ఒత్తిడిని తగ్గించడంలో, రక్త ప్రసరణను పెంచడంలో సహాయపడుతుంది.



ఇండిగోపై చర్యలు చేపట్టిన ప్రభుత్వం..

# 700కి పైగా విమానాలు రద్దు?

నినాదం మార్కెట్



దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, దేశీయ విమానాశ్రయాలలో 700 కి పైగా స్లాట్?లను వదులుకుంది. భారత విమానయాన నియంత్రణ సంస్థ ణ+జూ కఠినమైన చర్య తరువాత, ఎయిర్?లైన్ తన శీతాకాలపు విమానాలను తగ్గించుకోవాలని ఆదేశించింది.

గత సంవత్సరం డిసెంబర్ ప్రారంభంలో సంభవించిన భారీ అంతరాయం తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. పొగమంచు, ఇతర కారకాలు గణనీయమైన విమాన ఆలస్యాలకు కారణమయ్యాయి. ప్రయాణీకులు విమానాశ్రయాలలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. వేలాది విమానాలు రద్దు అయ్యాయి. డిసెంబర్ 3 -- 5 మధ్య, సుమారు 2,507 ఇండిగో విమానాలు రద్దు చేయడం జరిగింది. 1,852 విమానాలు ఆలస్యం అయ్యాయి, ఇది దేశవ్యాప్తంగా 3,00,000 మందికి పైగా ప్రయాణికులపై ప్రభావం చూపింది.

ఈ అంతరాయం నేపథ్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ణ+జూ) కఠినమైన చర్యలు తీసుకుంది. ఇండిగో శీతాకాల షెడ్యూల్?ను 10 శాతం తగ్గించింది. దీని కారణంగా ఇండిగో విమానయాన సంస్థ తన కొన్ని సేవలను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ ఆదేశాన్ని పాటిస్తూ, ఇండిగో ఇప్పుడు 717 ఉచిత స్లాట్?ల జాబితాను మంత్రిత్వ శాఖకు సమర్పించింది. స్లాట్ అంటే విమానాశ్రయంలో విమానం ల్యాండింగ్, బయలుదేరడానికి కేటాయించిన నిర్ణీత సమయం.

ఇండిగో ఖాళీ చేసిన స్లాట్లలో అత్యధిక వాటా దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో ఉంది. 717 స్లాట్లలో 364 ఆరు ప్రధాన మెట్రో విమానాశ్రయాలలో ఉన్నాయని సూచిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్?కతా, బెంగళూరు, హైదరాబాద్. వీటిలో, హైదరాబాద్ -- బెంగళూరు అత్యధిక సంఖ్యలో స్లాట్?లను కలిగి ఉన్నాయని చెబుతున్నారు. జనవరి నుండి మార్చి వరకు ఈ స్లాట్?లను ఖాళీ చేశారు.

ఈ పరిస్థితిని పరిష్కరించడానికి, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించింది. ఇతర విమానయాన సంస్థల నుండి దరఖాస్తులను కోరింది. ప్రయాణీకులకు అసౌకర్యాన్ని నివారించడానికి ఇండిగో ఖాళీ చేసిన స్లాట్?లను ఇతర విమానయాన సంస్థలు ఉపయోగించుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. అయితే, ఈ కొత్త స్లాట్?లను పొందడానికి ఏ విమానయాన సంస్థ కూడా దాని ప్రస్తుత మార్గాలను మూసివేయకూడదని మంత్రిత్వ శాఖ స్పష్టంగా పేర్కొంది.

ప్రభుత్వం ఇతర విమానయాన సంస్థలను ఆహ్వానించినప్పటికీ, విమానయాన నిపుణులు కంపెనీలు పెద్దగా ఆసక్తి చూపకపోవచ్చని భావిస్తున్నారు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది, నెట్?వర్క్ ప్లానింగ్, కొత్త మార్గాలను ప్రారంభించడం అనేది సుదీర్ఘమైన ప్రక్రియ. అంత త్వరగా సాధించడం కష్టం. కొత్త మార్గాన్ని ప్రారంభించి, ఒకటి లేదా రెండు నెలల తర్వాత దానిని మూసివేయడం ఆచరణాత్మకం కాదు.

మరో ప్రధాన కారణం ఏమిటంటే, ఖాళీ స్లాట్?లలో ఎక్కువ భాగం "రెడ్-ఐ" విమానాల కోసం కేటాయించనవి. ఇవి రాత్రి ఆలస్యంగా లేదా తెల్లవారుజామున నడిచే విమానాలు. ప్రయాణీకులు సాధారణంగా ఈ సమయాల్లో ప్రయాణించకూడదని ఇష్టపడతారు. కాబట్టి విమానయాన సంస్థలు ఈ స్లాట్?లను తక్కువ లాభదాయకంగా భావిస్తాయి.

ఈసారి విమానయాన సంస్థల ఏకపక్ష వైఖరిపై ణ+జూ కఠిన వైఖరి తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది. స్లాట్ కోతలతో పాటు, నియంత్రణ సంస్థ జనవరి 17న కార్యాచరణ లోపాల కారణంగా ఇండిగోపై రూ. 22.20 కోట్ల భారీ జరిమానా విధించింది. ఎయిర్?లైన్ జజూ పీటర్ ఎల్బర్స్?కు కూడా హెచ్చరిక జారీ చేశారు. విషయం అక్కడితో ముగియలేదు. ణ+జూ కూడా ఇండిగోను రూ. 50 కోట్ల బ్యాంక్ గ్యారెంటీని డిపాజిట్ చేయాలని ఆదేశించింది.

# అన్ని అవసరాలకూ ఒకటే కార్డ్?..

## డెబిట్ కమ్ క్రెడిట్ కార్డు తేనున్న వీసా

రవి ఏటీఎంకి వెళ్లి తన డెబిట్‌కార్డుతో కొంత నగదు విత్‌డ్రా చేశాడు. ఆపై షాపింగ్‌కు వెళ్లాడు. అక్కడ రూ.10వేలు విలువైన వస్తువులను కొనుగోలు చేశాడు. పెద్ద మొత్తం కావడంతో తన పర్సులో ఉన్న క్రెడిట్ కార్డును వినియోగించాడు. అలా తనకు నాలుగైదు బ్యాంకులకు సంబంధించి క్రెడిట్, డెబిట్‌కార్డులున్నాయి. దీంతో పర్సు మొత్తం వాటితోనే నిండిపోయింది. ఇలాంటి సందర్భంలో రెండింటికీ ఒకటే కార్డు ఉంటే ఎంత బాగుణ్ణో అనుకున్నాడు. ఒక్క రవికే కాదు.. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. అలాంటి వారి కోసమే ప్రముఖ కార్డు నెట్‌వర్క్ సంస్థ వీసా.. క్రెడిట్? అండ్ డెబిట్



కార్డును తీసుకురాబోతోంది. ఈ తరహా కార్డు జపాన్?లో విజయవంతం కావడంతో భారత్‌కూ తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.

వీసా ఫ్లెక్సిబుల్ క్రెడిన్షియల్ (వీసా ఫ్లెక్స్) పేరుతో వీసా తీసుకురాబోయే ఈ కార్డును క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులా వినియోగించుకోవచ్చు. లావాదేవీ విలువను బట్టి, మర్చంట్ టైప్‌ను బట్టి, వ్యక్తుల అవసరాలను బట్టి మీకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. కార్డుపై ఉండే 16 నంబర్ల సంఖ్యలో మాత్రం ఎలాంటి మార్పూ ఉండదు. చిన్న చిన్న లావాదేవీలకు డెబిట్? కార్డు.. పెద్ద లావాదేవీలకు క్రెడిట్ కార్డు అని సంబంధిత మొబైల్ బ్యాంక్ యాప్‌లో సెట్ చేసుకోవచ్చు. అవసరమైతే దీన్నో ప్రీపెయిడ్, ఫారెక్స్ కార్డు గానూ వినియోగించుకోవచ్చు. దీనివల్ల వేర్వేరు అవసరాల కోసం వేర్వేరు కార్డులు వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని ఉండబోదని వీసా ఇండియా అండ్ సౌత్ ఏషియా కంట్రీ మేనేజర్ సందీప్ ఘోష్ 'బిజినెస్ స్టాండర్డ్'తో పేర్కొన్నారు.

# ఖరీదైన మేకప్ అవసరం లేదు..

## ప్రతిరోజు ఉదయం ఈ 4 పనులు చేస్తే అందమైన, మృదు

అందమైన చర్మం కోసం చాలా మంది మార్కెట్లో వివిధ ఉత్పత్తులను ఉపయోగిస్తారు. అవన్నీ తత్కాలికంగా అందాన్ని పెంచుతాయి. కానీ, కొన్నిసార్లు ఇది చర్మానికి హాని కలిగిస్తుంది.అయితే, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా, మీరు మీ ముఖాన్ని సహజంగా ప్రకాశవంతం చేసుకోవచ్చు. దీని కోసం, మీరు డబ్బు ఖర్చు చేయవలసిన అవసరం లేదు. ఎక్కువ సమయం కూడా పట్టదు. మీరు ప్రతిరోజూ నిద్రలేచిన వెంటనే ఈ నాలుగు అలవాట్లను పాటిస్తే, మీ చర్మం సహజమైన మెరుపును పొందుతుంది.



**మీ ముఖాన్ని సహజంగా ప్రకాశవంతం చేసుకోవడానికి ఈ 4 పనులు చేయండి:**

**ముఖాన్ని చల్లటి నీటితో కడగాలి:**

మీరు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన వెంటనే మీ ముఖాన్ని చల్లటి నీటితో కడగాలి. ఈ సందర్భంలో, రసాయన ఆధారిత ఫేస్ వాష్?లను ఉపయోగించే బదులు, మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడానికి తేలికపాటి ఫేస్ వాష్ లేదా క్లెన్సర్?ను కూడా ఉపయోగించవచ్చు. వీలైతే, సహజ ఉత్పత్తులను వాడండి. ఇది మీకు ప్రకాశవంతమైన, అందమైన చర్మాన్ని ఇస్తుంది.

**టోనింగ్:**

ముఖం కడుక్కున్న తర్వాత టోనింగ్ చాలా ముఖ్యం. దీని కోసం మీరు రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. ముఖం కడుక్కున్న తర్వాత రోజ్ వాటర్ ను ముఖానికి అప్లై చేయడం వల్ల మీ చర్మాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, చర్మపు మచ్చలను తగ్గించి సహజమైన మెరుపును ఇస్తుంది.

**సీరం:**
మీ ముఖానికి టోనర్ రాసి, సీరం వేసుకునే ముందు రెండు నిమిషాలు అలాగే ఉంచండి. దీని కోసం విటమిన్ సి అధికంగా ఉండే సీరం వాడటం మంచిది. ఇది మీ చర్మం పొడిబారడాన్ని తగ్గిస్తుంది. చర్మాన్ని లోపలి నుండి పోషిస్తుంది. క్రమంగా చర్మం మెరుపును పెంచుతుంది.

**మాయిశ్చరైజర్:**

మీ ముఖానికి సీరం అప్లై చేసి, కొన్ని నిమిషాల తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇది మీ ముఖాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా మార్చడంలో ప్రభావవంతంగా ఉంటుంది.

ఈ నాలుగు చర్మ సంరక్షణ పద్ధతులను ప్రతిరోజూ పాటించడం వల్ల మీ ముఖ సౌందర్యం సహజంగా పెరుగుతుంది. మీరు ఇంటి నుండి బయటకు వెళ్ళిన ప్రతిసారీ సన్?స్క్రీన్ అప్లై చేయడం మర్చిపోవద్దు. ఎందుకంటే సూర్యుని హానికరమైన కిరణాలు మీ చర్మాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి, ఇంటి నుండి బయటకు వెళ్ళే ముందు మీ ముఖానికి సన్‌స్క్రీన్ అప్లై చేయండి.



## మల్లాపూర్ డివిజన్ లోని పెండింగ్ పనులను పరిష్కరించండి : నెమలి అనిల్ కుమార్



కాప్రా, జనవరి 24 ( నినాదం ) : నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో నాచారం సర్కిల్ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, డిప్యూటీ ఇంజనీర్ మహేశ్వరిని నెమలి అనిల్ కుమార్ కలిసి మల్లాపూర్ డివిజన్?లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పరిష్క రించాలని కోరారు. డివిజన్ పరిధిలోని మౌలిక సదుపాయాల పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వేగవంతంగా పరిష్కారాలు అమలు చేయాల్సిన అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మల్లాపూర్ డివిజన్ అభివృద్ధి పనులు సమయపాలనతో పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నెమలి అనిల్ సూచించారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతూరి రాజు గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, కోయలకొండ రాజేష్, కప్పర సాయి, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీళ్లకోసం రైతుల ఎదురుచూపులు

**వరి నాట్లు వేసిన రైతులకు న్యాయం చేయండి**

**యాసంగి పంటకు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించాలి.**

**ఉమ్మడి మెదక్ జిల్లా రైతుల పక్షాన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ వ్రాసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్దిపేట జనవరి 24,(నినాదం): ఉమ్మడి మెదక్ జిల్లా రైతుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ వ్రాసారు.. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఉమ్మడి జిల్లాలో సాగు, త్రాగు నీటి కి నోచుకోలేదని తెలంగాణ వచ్చాక కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి మెదక్ జిల్లా లో కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగంగా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ ల నిర్మాణాలను చేపట్టారని లేఖలో పేర్కొన్నారు.. ఈ రిజర్వాయర్ ల ద్వారా వరుసగా గత ఆరు సంవత్సరాలుగా జిల్లాలోని రైతుంగానికి గోదావరి జలాలు అందించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన నాలుగు ప్రాజెక్టు ల ద్వారా ఐదు (5) జిల్లాలు సిద్దిపేట, మెదక్, యాదాద్రి, జనగామ సిరిసిల్ల లకు సాగు త్రాగు నీరు అందించామని చెప్పారు.గత సంవత్సరం యాసంగి పంటకు కాళేశ్వరం జలాలతో నాలుగు ప్రాజెక్టు ల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగ కలిపి 3 లక్షల ఎకరాల పంట పండిందని గుర్తు చేస్తున్నానని తెలిపారు. ఈ సంవత్సరం కూడ యధావిధిగా సాగు నీరు అందించడానికి నీటి ప్రణాళిక కమిటీ ని ఆదేశించగలరని లేఖ ద్వారా మిమ్మల్ని కోరుతున్నానన్నారు.ఇప్పటికే యాసంగికి రైతులు నాట్లు వేసుకొని నీళ్ళ కోసం ఎదురు చూస్తున్న నేపథ్యం లో ప్రభుత్వం తరుపున నీటి విడుదల కై భరోసా ఇవ్వాలని చెప్పారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాలువల ద్వారా పంట పొలాలకు నీళ్ళు అందించాలి. అదేవిదంగా గతం లో మాదిరిగా ఈ ప్రాజెక్టు ల ద్వారా చెరువు లు, కుంటలు చెక్ డ్యామ్ లతో భూగర్భ జలాలు పెరిగేవి, ఈ సంవత్సరం కూడా చెరువు లకు, కుంటలకు,చెక్ డ్యామ్ లకు కాలువల ద్వారా నీటిని విడుదల చేసి భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయగలరన్నారు..ఈ సందర్భంగా నీటి విడుదల పై ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వం తరుపున ఉమ్మడి జిల్లా రైతాంగానికి తక్షణమే నీళ్లు విడుదల చేయాలని రైతుల పక్షాన లేఖ ద్వారా ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేసారు.

## విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలి

**ఉపాధిహామి పథకాన్ని కొనసాగించాలి**

**సిపిఎం నాయకుడు వెంకయ్య**



కొడంగల్,జనవరి 24(నినాదం) : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన విబిజీ రాంజీ బిల్లును రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ను కొనసాగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య అన్నారు.శనివారం రోజు కొడంగల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీలకు వ్యతిరేక బిల్లులు తీసుకువస్తు రైతు కార్మిక, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ లో పనిచేసే వ్యవసాయ కూలీలకు రోజుకు 600 రూపాయల కూలీవేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రైతు భరోసా అందడం లేదని,ఆరు గ్యారంటీ లు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యమైందని ఎత్తి చూపారు.ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, మల్లయ్య, వెంకటయ్య,గుండప్ప, రాములు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి

**స్పీకర్ ప్రసాద్ కుమార్**



వికారాబాద్, జనవరి 24(నినాదం): మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఏ బి న్యూస్ 2026 క్యాలెండరును శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన అక్షరం మెరుగైన జర్నలిజం అనే నినాదంతో వార్తలు ప్రసారం చేస్తున్న ఏబీ న్యూస్ చానల్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజలకు ఉపయోగకరమైన వార్త ప్రసారాలను అందించాలని ఆకాంక్షించారు .కుల మతాలకు అతీతంగా పేదవారికి సేవ చేయాలని ప్రజలకు మారుమూల ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బేగరి రాజు, అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూరాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, జనవరి24 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిమాన్విత శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూరాలని స్వామి వారిని వేడుకున్నానన్నారు . బ్రహ్మోత్సవాలలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ



చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, బాబు గౌడ్, బండ మహేందర్, బ్రహ్మానంద చారి,



మల్లేష్ గౌడ్, మెట్ల శ్రీను, ప్రభాకర్, వెంకటేష్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను, నాగరాజు, జయకృష్ణ, మనోజ్, బిఎస్ఆర్ నాని, సాజిద్, గిరి, హనుమంత్, రాము, చంద్రశేఖర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలుపాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం

**పౌరుల సహకారంతోనే రోడ్డు భద్రత సాధ్యం : ఏసిపి శంకర్రావు**




అల్వాల్, జనవరి24(నినాదం) : రోడ్డు ప్రమాదాల నివారణలో పౌరుల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని అందుకుగాను ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించవలసిన ఉందంటూ ఏసిపి శంకర్రావు అన్నారు.అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు, అల్వాల్ పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఅరైవ్ అలైవ్లి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఆలయానికి వచ్చిన భక్తులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా భక్తులు వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించి తమ ప్రాణాలను రక్షించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని , హెల్మెట్ ధరించడం. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ప్రజల భద్రత కోసమే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ సీఐ ప్రశాంత్, ట్రాఫిక్ సీఐ శంకరయ్య, ఎస్ఐ లు రాఘవేందర్ రెడ్డి, దేవేందర్,నవీన్ రెడ్డి, రాజశేఖర్,మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస ప్రార్థనలకు సౌకర్యాలు కల్పించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

రంగారెడ్డి బ్యూరో, జనవరి 24 (నినాదం) : పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు ఉపవాసాలు ప్రార్థనలు నిర్వహించుకునేందుకుగాను సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం 2026 సందర్భంగా సన్నహాక ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసం మరియు ప్రార్థనలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించుకోవడానికి అవసరమైన సౌకర్యాలను, పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్, భద్రత, మసీదులు మరియు ప్రజా ప్రదేశాలలో సౌకర్యాలు వంటి తగిన మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించి తగు సూచనలు జారీ చేసినారు. మత పెద్దలు విద్యుత్ సదుపాయము, స్ట్రీట్ లైట్స్, మంచి నీటి సదుపాయము, మరియు వీధి కుక్కలను నియంత్రిచుట లాంటి సమస్యలను పరిష్కారించాలని అదనపు కలెక్టర్ ను కోరడం జరిగినది.




అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను మత పెద్దలు సూచించిన పలు అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సైబరాబాద్ ఫ్యూచర్ సిటీ డిసిపి, ఆర్డీఓ సరిత, పోలీసు అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత అధికారులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి శ్రీశ్రీశ్రీ మహహ్మాయి దేవాలయ 126 వార్షిక బ్రహోత్సవాలు

సిద్దిపేట, జనవరి 24(నినాదం): శ్రీ శ్రీ శ్రీ మహహ్మాయి దేవాలయం 126 వార్షిక బ్రహోత్సవాలు జనవరి 26 వ తేది నుంచి ఫిబ్రవరి 7 వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా స్వర్ణకార సంఘం కన్వీనర్, కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం, ఆలయ అర్చకుడు శంకరా చారి తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ మహమ్మాయి దేవాలయంలో శ్రీ మహహ్మాయి దేవి ఆలయ కమిటీ, బులియన్ మర్చంట్, పట్టణ స్వర్ణకార సంఘం ప్రతినిధులు వార్షిక బ్రహోత్సవాల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్సవాల్లో భాగంగా 13 రోజుల పాటు ఉదయం శత చండీ యాగం, సాయంత్రం 108 మంది ముత్తైదువులతో కోటి లలితా పారాయణయు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా 26న గ్రామ దేవతల పూజలు, 27న సుప్రభాత సేవ, ద్వజారోహనం, గోపూజ, యాగశాల ప్రవేశం, సర్వ మంటపదేవతా ఆవాహనలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 28న లక్ష గరిక పూజ, లక్ష ఉండ్రాల నివేదన పూజ, 29న శ్రీ మేధా దక్షిణ మూర్తి పూజ, లక్ష పుష్పార్చన, సరస్వతీ పూజ, 30న కుంకుమార్చనలు, సహస్ర కమలార్చన, 31న లక్ష తులసీదలార్చన, నాగవల్లి దళార్చన, మహా దీపోత్సవం, ఫిబ్రవరి 1వ తేదిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, పల్లకి సేవా, 2న మహా లింగార్చన, ఏకాదశ రుద్రాభిషేకం, మహా బిల్వార్చన, 3న లక్ష గౌరమ్మల పూజ, 11 వేల ఒక వంద పదహారు గాజుల చేత, మరియు 9 వేల పసుపు కొమ్ముల చేత శ్రీ మహమ్మాయమ్మ దేవికి విశేష పూజ, 4న అష్టోత్తర శత కలశాభిశేకం, 5న అమ్మవార్లకు సుగంధ ద్రవ్యాల చేత మహాభిషేకం, 6న మహా పూర్ణాహుతి, సుహాసిని, కుమారి పూజ, 7న రథోత్సవము, కోమటి చెరువులో చక్రస్నానం, మహా సంప్రోక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, రాత్రి అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం వెంకట నర్సయ్య, కిష్టపురం ప్రభాకర్, కల్లెపల్లి మహేష్, మోహన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతులు అన్నిరంగాల్లో రాణించాలి.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**ఎస్పీ స్నేహ మెహ్రా**

వికారాబాద్, జనవరి 24(నినాదం): జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో బాలికల కోసం వక్తలు ప్రసంగిస్తూ పలు సూచనలు అందించారు. పలు విషయాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ స్నేహ మెహ్రా జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ కొత్తగాడి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారని, ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కేవలం ప్రతిభ మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్య అనేది మీరు ధరించే అత్యంత శక్తివంతమైన ఆభరణమని పదునైన ఆయుధమని అన్నారు. అవి బాలికల భవిష్యత్తును మార్చడమే కాకుండా సమాజంలో గౌరవప్రదమైన




స్థానాన్ని కల్పిస్తుందని చెప్పారు. ప్రతి బాలిక తనకు తాను ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా అధిగమిస్తూ విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. బాలికలు తమపై తాము నమ్మకం పెంచుకోవాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా వెనకడుగు వేయకుండా ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా బాలికల రక్షణ మరియు భద్రత అంశాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అన్యాయం జరిగినప్పుడు భయపడి మౌనంగా ఉండటం నేరస్తులకు మరింత ధైర్యాన్ని ఇస్తుందని, కాబట్టి ప్రతి బాలిక తన గళాన్ని విప్పి ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ బాలికలు, మహిళల భద్రత కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. ఎలాంటి ఆపదలో ఉన్నా లేదా వేధింపులకు గురైన సందర్భాల్లో సంకోచించకుండా వెంటనే 100 డయల్ చేయాలని లేదా షీ టీమ్ వాట్సాప్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థినులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు. ఈ వేదికగా జిల్లా షీ టీమ్ అధికారులు, కళాజాత బృందం ఆటపాటలు, ప్రదర్శనల ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళా భద్రతకు సంబంధించిన చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై విద్యార్థినులకు ఎంతో ఆకట్టుకునే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సరోజా, అహటు ఏ హెచ్ టీ యూ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎం.వి.ఎఫ్ ఫౌండేషన్ అధికారులు, జిల్లా షీ టీమ్ సిబ్బంది, కళాజాత బృందం అధికారులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దీక్షకు సంఘీభావం తెలిపిన కూన శ్రీశైలం గౌడ్


**కంటోన్మెంటును జిహెచ్ఎంసి లో కలపడం న్యాయసమ్మతం**

కుదుల్లాపూర్, జనవరి 24 (నినాదం) : కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయాలనే డిమాండ్ తో ఐదు రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ దీక్షా శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం, మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేయాలన్న డిమాండ్ న్యాయ సమ్మతమైనదన్నారు. కంటోన్మెంట్లో నివసిస్తున్న ప్రజలకు సకాలంలో ఇంటి అనుమతులు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర కనీస మౌలిక వసతులకు పొందాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి అన్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జిహెచ్ఎంసిలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి జిహెచ్ఎంసిలో విలీనం చేయాలను డిమాండ్ చేశారు.ఒకప్పుడు నగరానికి శివారులో కంటోన్మెంటు ఉండేదని, ఇప్పుడు నగర విస్తరణతో జిహెచ్ఎంసిలో భాగమైందన్నారు. కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేసే




వరకు జరిగే పోరాటంలో, నా సంపూర్ణ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బండ్లగూడ జాగిర్‌లో కొనసాగించాలి



రాజేంద్రనగర్ జనవరి 24 నినాదం : నార్సింగి లోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని హిమాయత్ సాగర్ లోని పాత మున్సిపల్ ఆఫీస్ లో కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి స్థానిక నాయకులు విజ్ఞప్తి చేశారు. నార్సింగ్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కొండాపూర్ కు బదులు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ, గండిపేట్, నార్సింగి, మణికొండ తదితర ప్రాంతాల నాయకులు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని హిమాయత్ సాగర్ లో కొనసాగిస్తే బాగుంటుందని వారు అభిప్రాయపడ్డారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ మేయర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీగండిపేట మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్ , నార్సింగి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సురేష్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చిత్తారమ్మ దేవి జాతర రెండవ రోజు ఘనంగా వేడుకలు


**అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలం గౌడ్**

**ఆవాహియ దేవతా హోమాలు నిర్వహించిన వేద పండితులు**

కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం లోని ప్రఖ్యాతగాంచిన శ్రీ చిత్తరమ్మ దేవి జాతర వేడుకలలో భాగంగా శనివారం దేవాలయంలో గవ్యాంత పూజలు, మూలమంత్ర జపము, ఆవాహియ దేవతాహోమాలు, చండీ హోమము, పూర్ణహూతి, బలిప్రధానం, రుత్విక్ సన్మానం వంటి కార్యక్రమాలతో ప్రత్యేక పూజ వేడుకలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు పూలఘటం ఊరేగింపు గాజులరామారం నుండి శ్రీ చిత్తరమ్మ దేవి ఆలయం వరకు భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ చిత్తరమ్మ దేవి ఆలయంలో



శనివారం నిర్వహించిన జాతర వేడుకలకు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూనా శ్రీశైలం గౌడ్, ఆయన సోదరుడు కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య



అతిథు లుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలం దరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ చిత్తారమ్మ తల్లి అమ్మ వారి ఆశీస్సులు కృప, కటాక్షాలు, చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ వారు కూన శ్రీశైలం గౌడ్ ను వారి సోద రుడు శ్రీని వాస్ గౌడ్ ను ఆలయ మర్యా దలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసా దాలు అందించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

అల్వాల్, జనవరి 24 (నినాదం) : సామాజిక నాయకులు కుసుగుండ్ల మల్లారెడ్డి కుటుంబ సభ్యులు శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం ఆచరించి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు శనివారం మల్లారెడ్డి దంపతులు అన్న ప్రసాద ఇతరులకు దాతగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు





# వైద్యంలో నిపుణుడు ప్రజాసేవలో మహారాజు

## ప్రజా సేవకుడికి ప్రజల ఆశీర్వాదం .. ప్రచారంలో దూసుకెళ్తున్న డాక్టర్ సురంజన్

**జమ్మికుంట, జనవరి 24 (నినాదం)**

వైద్య వృత్తిని దైవంగా భావించి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ పేదల డాక్టర్ గా పేరు పొందిన డాక్టర్ కే సురంజన్ ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో స్థానిక మున్సిపల్ ఎన్నికల బరిలో నిలుచున్నారు. మున్సిపల్ పరిధి లోని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన డాక్టర్ సురంజన్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రోగి నాడి పట్టుకొని అతనికి ఉన్న జబ్బు ఏమిటో తెలిపే డాక్టర్ సురంజన్ పేద ప్రజలకు ఏం చేస్తే వారు సంతోషంగా ఉంటారు వారి అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో ఆలోచించి దానికి అనుగుణంగా తన కార్యాచరణ రూపొందించుకొని స్థానిక ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సురంజన్ ను నినాదం పలకరించగా, ఇప్పటికే డాక్టర్ గా ఎంతోమందికి సేవ చేస్తూ ఉన్నానని వైద్య వృత్తిలో చేస్తున్న సేవతోపాటు ప్రజలకు సేవ చేయాలని ఒక చిన్న సంకల్పంతో రాజకీయాల్లోకి అడుగు



వేయడం జరిగిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిచి పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అంతేకాకుండా ఒకవైపు వైద్యుడిగా మరొకవైపు నాయకుడిగా సేవలు అందిస్తానని తెలిపారు.

**బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు**

వెంటిలేటర్ పై ఉన్న వ్యక్తిని బాగు చేసి తన ఇంటికి పంపిన చరిత్ర తనకు ఉందని ప్రణాపాయ స్థితిలో వచ్చిన వారికి ప్రాణదానం చేసి ఎంతో మందికి ఊపిరి పోసానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అన్న అంటే నేను ఉంటానని నన్ను నమ్ముకున్న నా జనానికి నేను అన్నగా బిడ్డగా సేవలు అందిస్తానని తెలిపారు. రాజకీయాల్లోకి రాగానే తనపై పరోక్ష దాడులు మొదలయ్యాయని ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు.

**ప్రజల ఆశీస్సులే దీవెనలు**

నన్ను నమ్ముకుని నా ఆస్పత్రికి వచ్చి వైద్యం చేయించుకొని ఆరోగ్యంతో తిరిగి వెళ్లిన ప్రజల ఆశీస్సులే నా ఆస్తులు అని వారి చిరునవ్వులే నా సిరి సంపదలు అని డాక్టర్ సురంజన్ అన్నారు. వైద్య వృత్తిలో ఉన్నప్పుడే ఎన్నో సవాలు ఎదుర్కొన్నానని రాజకీయాల్లోకి రావడం తట్టుకోలేని కొంతమంది నాపై పరోక్ష దాడులకు దిగడం నాకు గెలుపుకు నాంది అని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉన్నంతవరకు నాకు ఏమి కాదని ప్రజా దీవెనలే రేపు ఓటుగా మలుచుకుని గెలుస్తానని ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదురెళ్లి ప్రజాసేవ చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నా వార్డు ప్రజల సంక్షేమం కోసం నా ఊపిరి ఉన్నంతవరకు సేవ చేస్తానని కుల మతాలకు అతీతంగా అందరిని కలుపుకుని పోయి ముందుకు కొనసాగుతానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.





# మున్నా.. నేనున్నా..?

## కన్నీటి పర్యంతమైన కార్యకర్త.. అక్కున చేర్చుకున్న అడ్లూరి

**కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శనివారం రాయికల్ పట్టణంలో మంత్రి అడ్లూరి సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో చోటు చేసుకున్న భావోద్వేగమైన సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.**

**- జగిత్యాల ప్రతినిధి జనవరి 24 నినాదం**

ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్త మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు మాట్లాడబోతూ బోరున విలపించారు. ఇది కార్యకర్త కుటుంబ సభ్యులకు ఉన్న కష్టం కాదు. మున్సిపల్ ఎన్నికల్లో బీఫామ్ ఇవ్వాలన్న ఆశ లేదు. పార్టీలో పదవులు కావాలనే కోరిక లేదు. కేవలం ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ నమ్ముకున్న నాయకుల కోసం జిందాబాద్ లు కొట్టి ఊరేగింపులు ఉత్సవాలు అధికార పార్టీలతో కొట్లాట లాంటి స్ట్రగుల్ చేసిన కార్యకర్త మంత్రి ముందు బోరున ఏడ్చేశారు ఎందుకు..? 30 ఏళ్లుగా ప్రాంతీయ పార్టీలు అనేక ఆశలు పెట్టిన మూడు రంగుల జెండా కోసం నమ్ముకొని నికార్సైన రాజకీయ నాయకునిగా ఈ ప్రాంత ప్రజలకు కొండంత అండగా ఉన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డికి పదవులు ఇవ్వక పోయినా పర్వాలేదు కానీ ప్రజా నాయకుడిగా గుర్తింపు తగ్గితే తట్టుకోలేకపోతున్నం సార్ అంటూ విలపించారు. నిజంగా కాంగ్రెస్ పార్టీ చేసుకున్న అదృష్టం ఏంటంటే ఇలాంటి నిజాయితీగల కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండడమే ఆ పార్టీ చేసుకున్న అదృష్టం. ప్రస్తుతం జగిత్యాల నియోజకవర్గం లో ఒరిజినల్ కార్యకర్తలు హింసను అనుభవిస్తున్నారని మంత్రి ముందు బోరున ఏడ్చారు. మున్నా అనే ఈ కార్యకర్తను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెన్నుతట్టి అక్కున చేర్చుకొని మున్నా నేనున్నా మీకేం కాదని హామీ ఇవ్వడంతో కార్యకర్త ముఖంలో సంతోషం చోటుచేసుకుంది. ఇలా అనేకమంది కార్యకర్తలు కాంగ్రెస్ భావజాలంతో ఉండి ఇబ్బందులు పడుతున్నారని సమావేశంలో మంత్రి ముందు వివరించారు.

# టీ ఎన్జీవోల సంఘం డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్, జనవరి 24(నినాదం)**

శనివారం రోజున జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో, జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి చేతుల మీదుగా తెలంగాణ ఎన్జీవోల సంఘం, కరీంనగర్ జిల్లా డైరీ2026 ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం. శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, తెలంగాణ ఎన్జీవోల సంఘం రూపొందించిన డైరీలో ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా మీడియా ప్రెస్‌కు సంబంధించిన ముఖ్యమైన ఫోన్ నంబర్లు, ఉద్యోగులకు అవసరమైన ముఖ్యమైన జీవోలు, జిల్లా స్థాయి అధికారుల సంప్రదింపు వివరాలను పొందుపరచడం అభినందనీయమని తెలిపారు.ఉద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ విధమైన సమాచారాన్ని ఒకే డైరీలో సమగ్రంగా అందుబాటులో ఉంచినందుకు గాను జిల్లా కలెక్టర్



తెలంగాణ ఎన్జీవోల సంఘ నాయకులను, సంఘ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు ఉద్యోగులకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జివో సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సహఅధ్యక్షులు ఓంటెల రవీందర్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, రూరల్ అధ్యక్షులు కోదూరి వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి అంబటి నాగరాజు, జిల్లా నాయకులు శారద, సబితా, హరిప్రియ, సుస్మిత, సరిత, శైలజ, స్వర్ణలత, సూర్యశ్రీ, కామ, సతీష్, బాస పవన్ కుమార్, హర్మీందర్ సింగ్, ఎండి అస్గర్ అలీ, కరుణాకర్, రామస్వామి, శంకర్, వెంకటరెడ్డి, దొంత రాజు, తాళ్ల నారాయణ, రాజేష్, ఎడ్ల మహేష్, మల్క రాజేశ్వరరావు, కొండయ్య, నర్సయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేంద్ర రావు

**కరీంనగర్, జనవరి 24(నినాదం)**

కరీంనగర్ మార్కెట్ రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు రాజేంద్ర రావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అర్చన ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలువురు కాంగ్రెస్ నేతలు, ఆలయ ధర్మకర్తలు, ఆలయ అధికారులు భక్తులు పలువురు ప్రతినిధులతో కలిసి రాజేందర్ రావు ఊరేగింపుగా వెళ్లి పాత బజార్ లోని శివాలయం నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయానికి పుట్ట బంగారం తీసుకొచ్చారు. శివాలయంలో రాజేందర్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమాల్లో రాజేందర్రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యులు అంజన్ కుమార్ ఆలయ అధికారులు ఆలయ ధర్మకర్తలు పలువురు నేతలు మహిళలు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వర్ణకార సంఘానికి భవన నిర్మాణానికి వినతి

**మెట్ పల్లి జనవరి 24: ( నినాదం)**

మెట్‌పల్లి పట్టణ స్వర్ణకార సంఘ ప్రతినిధులు శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘును, హైదరాబాద్ వారి నివాసంలో కలిశారు. సంఘానికి కమిటీ హాలు నిర్మాణానికి సహకరించాలని కోరారు. సంఘానికి 156 గజాల స్థలం సిద్ధంగా ఉందని, భవన నిర్మాణానికి, నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల కోటా నుంచి రూ.15 లక్షలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది పేద స్వర్ణకారులకు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యను ఎంపీ అరవింద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ రఘు హామీ ఇచ్చారు.

## పోటీ చేసే అభ్యర్థులు, బలపరిచే వ్యక్తులు పన్నులు పూర్తిగా చెల్లించాలి

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట , జనవరి 24 (నినాదం)**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పన్నులు పూర్తిగా చెల్లించాలని, అభ్యర్థిని బలపరిచే వ్యక్తులు సైతం పన్నులు పూర్తిగా చెల్లించి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు, బలపరిచే వ్యక్తులు ఇంటి పన్నులు, నల్ల పన్నులు, బలపరిచే వ్యక్తులకు సంబంధించిన షాపు ఉంటే ఆ షాపుకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ పూర్తి చెల్లించి నామినేషన్ వేయాలని, లేని పక్షంలో నామినేషన్ తిరస్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు సమర్పించిన జనగమ వాణి

**కరీంనగర్, జనవరి 24(నినాదం)**



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 29వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు జనగమ వాణి దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన చైర్మన్ మడుపు మోహన్, రాష్ట్ర కార్యదర్శి రహమత్ హుస్సేన్‌లకు ఆమె దరఖాస్తు అందజేశారు.29వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలిచి ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో దరఖాస్తు చేసుకున్నట్లు జనగమ వాణి తెలిపారు. పార్టీ నాయకత్వం తనను ఆదరించి, ఆశీర్వదించి అవకాశం కల్పించాలని కోరారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

### హెల్మెట్ ధారణ ప్రాణరక్ష : కలెక్టర్ పమేలా సత్పతి

### 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చు: సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్, జనవరి 24(నినాదం)**

37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని, ఏరైవ్ –ఏ లైవ్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,. డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ' కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు అవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా మన దేశంలో 22 కోట్ల 10 లక్షల బైక్‌లు ఉన్నాయని, ప్రమాదాలు జరిగినప్పుడు తలకి గాయం కాకుండా ఉంటే ప్రాణాపాయం తప్పుతుందని గుర్తుచేశారు. వాహనదారులు వ్యక్తిగత భద్రత





పాటిస్తూనే, ఇతరులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరపున హెల్మెట్లను పంపిణీ చేశారు.

**90 శాతం ప్రమాదాలను నివారించవచ్చు: సీపీ గౌష్ ఆలం**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, గతేడాది గణాంకాలను వివరించారు. గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మరణించగా, అందులో 40 శాతం (80 మంది) టూ వీలర్ వాహనదారులే. మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కొనసాగిన ర్యాలీ మార్గం.పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ.. బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోట, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా సాగి తిరిగి పరేడ్ గ్రౌండ్‌లో ముగిసింది.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్ మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ గర్ల్స్ తరంగ్ వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్, జనవరి 24(నినాదం)**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని, సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ప్రోత్సాహం అందించాలని శ్రీమతి డి.సాధన , చైర్ పర్సన్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, కరీంనగర్ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో స్థానిక రేకుర్తి రోడ్ లో గల ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో వేడుకగా నిర్వహించినటువంటి తరంగ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజం గురించి అవగాహన కల్పించాలని చక్కటి ప్రణాళికల ద్వారా విజయం సాధించడం లక్ష్యంగా ప్రోత్సాహం అం దించడం ద్వారా సమాజంలో సుస్థిర స్థానాన్ని పొందుతారని చెప్పారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు కావలసినటువంటి




వనరులను సమకూర్చి వారిని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ ఉండాలని చెప్పారు.ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల మాటలను అనుసరించాలని, ఉపాధ్యాయులు బోధించినటువంటి విషయాలను సాధన చేసి ఘనవిజయాలను సొంతం చేసుకోవాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కటి విద్యను అందించడం జరుగుతుందని వివిధ స్థాయిలలో స్థిరపడడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు.విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని తరగతి గదిలో బోధించిన విషయాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని తద్వారా వాటిలో పట్టు సాధించగలుగుతారని చెప్పారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని, నైతిక విలువలను పెంపొందించవలసినటువంటి అవసరం చాలా ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్మ కాండ నిలయానికి చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### 15 లక్షల సి ఎస్ ఆర్ ఫండ్ నిధులతో మానేరు ఒడ్డున భూమి పూజ చేపట్టిన బిజెపి నేతలు, మాజీ మేయర్లు

**కరీంనగర్, జనవరి24(నినాదం)**

పట్టణంలోని మానేరు ఒడ్డున, తీగల బ్రిడ్జ్ సమీపంలో హను మాన్ దేవాలయం పక్కన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ రూ.15 లక్షల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ సిఎస్ఆర్ నిధులతో నూతన కర్మకాండ నిలయానికి చర్యలు చేపట్టారు. ఈ మేరకు శనివారం రోజున బిజెపి నేతలు , మాజీ మేయర్లు డి శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్రప్రసాద్ , సాయిని మల్లేశం, జీవి రమణ, అవదుర్తి శ్రీనివాస్ , శ్రీధర్ , కే .పి.చంద్ర , వెంకట్ రెడ్డి , నాయకులు, కార్యకర్తలు తో పాటు, పుర ప్రముఖులు చందా లక్ష్మీనారాయణ , ముత్యం లు కలిసి నూతన కర్మకాండ నిలయ భవన పనుల ప్రారంభోత్సవానికి అర్చకులు పేరుకల రాజయ్య చే భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో సొంత నివాసం లేని



ఎంతోమంది ప్రజలు తమ వారిని కోల్పోయినప్పుడు కర్మకాండ లు నిర్వహించడానికి అనేక సమస్యలు, ఇబ్బందులను ఎదుర్కొనే దయనీయ పరిస్థితిల పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చలించి పోయారని తెలిపారు. కరీంనగర్లో సరైన నీడలేని ఎంతోమంది అభాగ్యుల కోసం , కిరాయి నివాసాల వద్ద మృతదేహం ను ఉండనివ్వలేని దయనీయ పరిస్థితిలు వస్తుండడంతో కేంద్ర మంత్రివర్యులు బండి బండి సంజయ్ కుమార్ ఈ విషయం పై ఆలోచన చేసి కర్మకాండ నిలయం ఏర్పాటు కోసం చర్యలు చేపట్టారన్నారు. మరణించిన వ్యక్తి ఆత్మ శాంతి కోసం , అంత్యక్రియలు యధాశక్తిగా శ్రద్ధగా పాటించుకోవడానికి , కర్మకాండలు సక్రమంగా జరుపుకోవడానికి అవసరమైన భవనాన్ని నిర్మించడానికి కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ ఫండ్స్ తో కర్మకాండ నిలయాన్ని మానేరు ఒడ్డున ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రోగ్రాం లో ఆనంద్ మార్గ్ పర్ చారిక సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న జమ్మికుంటకు రానున్న సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర

### రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్

**జమ్మికుంట, జనవరి 24 (నినాదం)**



జనవరి 26 న జమ్మికుంట పట్టణంలో భగవాన్ శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర రానున్నదని సత్యసాయిబాబా వారి శతాబ్ది వేడుకల సందర్భంగా వారి దివ్య సందేశాలైన అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు, ఎల్లప్పుడూ సహాయం చేయి, ఎవరిని బాధించకు అనే సూక్తులను వారి దివ్య సందేశాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పడానికి ఈ పవిత్ర రథయాత్ర రూపకల్పన చేయడం జరిగింది అని జమ్మికుంట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను. సతీష్ కుమార్ తెలిపారు. జనవరి 26 సోమవారం ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు రథోత్సవ కార్యక్రమం సత్యసాయి మందిరం నుండి బయలుదేరి స్రవంతి కాలేజ్, గ్రైన్ మార్కెట్ రోడ్, మెయిన్ రోడ్ బస్టాండ్ మీదుగా గాంధీచౌక్ చేరుకుంటుంది అని అక్కడ ప్రజా ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, బాటసారిలు అందరూ స్వామి వారి దివ్య దర్శనం చేసుకున్న అనంతరం సాంస్కృతిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సమితి కన్వీనర్ తెలియజేసారు అనంతరం గాంధీ చౌక్ నుండి రథోత్సవం కాలేజి రోడ్డు మీదుగా సత్య సాయి మందిరం కి చేరుకుంటుందని ఈ రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకోవాల్సిందిగా ఆయన పట్టణ ప్రజలకు తెలిపారు."



# ఆప్యాయత పరిమళించే.. మనసులు పులకించే..

## ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలతో మంత్రి అడ్లూరి... రెండు గంటలసేపు కార్యకర్తలతో కలివిడిగా..

**జగిత్యాల ప్రతినిధి జనవరి 24 నినాదం**

గుండెలోన రగిలిన బాధను ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన రూపంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు భావోద్వేగంతో వివరించారు. మంత్రి కూడా కార్యకర్తల్లో కార్యకర్తలాగా కలిసిపోయి ఓపికతో గంటసేపు బాదలు పంచుకున్న సన్నివేశం కార్యక్రమాన్ని చూసే వారి కళ్ళు చెమ్మగిల్లాయి. శనివారం రాయికల్ మున్సిపల్ పట్టణంలో ఒరిజినల్ కాంగ్రెస్ వలస కాంగ్రెస్, రెండు కార్యక్రమాలకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. డ్వాక్రా గ్రూప్ మహిళలకు చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రి కి భోజనం ఏర్పాటు చేశారు. వలస కాంగ్రెస్ వాదులతో మంత్రి భోజనం చేయడం ఇష్టం లేకనో లేక మరే కారణం చేతనో భోజనం చేయకుండానే తన రాజకీయ గురువు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తల కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి రాకతో ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున జై కాంగ్రెస్ అంటూ నినదించారు. రాయికల్ ప్రాంతంతో పాటు పట్టణానికి ప్రాంతంకు చెందిన దాదాపు 200 మంది ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల తో మంత్రి కలిసి పోయారు. తిండి తిప్పలు పక్కనపడేసి ఓపికతో దాదాపు రెండు గంటల పాటు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆవేదనను అభిప్రాయాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఓపికతో విన్నారు. కొంతమంది కార్యకర్తలు ప్రసంగిస్తూనే కన్నీటి పర్యంతమయ్యారు. కాంగ్రెస్ భావజాలాన్ని విధానాలను అణువణువున పునికి పుచ్చుకొని ఏళ్ల తరబడి జెండా





మోస్తున్న కాంగ్రెస్ కార్యకర్తల మనోవేదనను మంత్రి అడ్లూరి అక్కున చేర్చుకొని ఓదార్చి పక్క హామీ ఇచ్చి వెన్నుతట్టడంతో కార్యకర్తల ముఖంలో సంతోషం వెలివేరిసింది. కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి అడ్లూరిని పెద్దగా కోరిన డిమాండ్లు ఏమీ లేవు. తమ అస్తిత్వం కాపాడాలని కాంగ్రెస్ భావజాలం విధానాలు పొల్యూట్ కాకుండా చూడండి అంటూ వేడుకున్నారు. వలస బాదుల పట్ల ప్రేమ చూపిన కాంగ్రెస్ కార్యకర్తల ప్రయోజనాలను కాలరాయొద్దంటూ వేడుకోవడం నిజంగా అక్కడి చూసేవారిని భావోద్వేగానికి గురిచే



సింది. రాయికల్ పట్టణ శివారు గ్రామాల నుంచి ముఖ్యమైన కార్యకర్తలు నాయకులు తరలివచ్చి మంత్రి అడ్లూరికి వినతి పత్రాలు సమర్పించారు అనంతరం డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా ముందుగా రాజీనామా చేసేది నేనే అంటూ బాహాటంగా చెప్పడంతో సమావేశం పూర్తిగా చప్పట్లతో వీజీలతో నిండిపోయింది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 2018 నుంచి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించి ఖచ్చితంగా బీఫాంలో అందజేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని దానికి పూర్తి నాది గ్యారెంటీ అంటూ డిసిసి అధ్యక్షులు నందయ్య చెప్పడంతో ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందం వెలివేరిసింది. ఇది సమావేశమా ఆత్మీయ సమ్మేళనమా అనే విధంగా సాగిన తీరు హర్షణీయం. అంతకుముందు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్న డ్వాక్రా గ్రూపు మహిళలకు చెక్కుల పంపిణీలో అనేకమంది వినతి పత్రాలు డిమాండ్లు వినిపించారు. ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తల్లో కాంగ్రెస్ పార్టీ అస్తిత్వాన్ని కాపాడలని కోరుకోవడం కాంగ్రెస్ పార్టీ పట్ల కార్యకర్తల్లో ఎంత నిబద్ధత ఉందో ఈ సమావేశం కళ్ళకు కట్టినట్టు చూపించింది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాయికల్ పట్టణానికి చేసిన సేవలు కొన్ని చెప్పుకొచ్చి మాదిగ కుంటను ఆధునికరించాలని దీనికోసం నిధులు కేటాయించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కరుడు గట్టిన సైన్యం ఉండడమే ఆ పార్టీకి ఉన్న నిజమైన ఆస్తి అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు కచ్చితంగా కౌన్సిలర్ గా గెలుస్తారని వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండదండలు ఉంటాయని అన్నారు. ఆకలి మరిచిపోయిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్త లాగా కార్యకర్తల్లో తిరుగుతూ మనోధైర్యాన్ని ఖచ్చితమైన హామీలను ఇచ్చి ఆ ప్రాంత కాంగ్రెస్ పార్టీకి జీవాయువులు ఊదారని చర్చ నడుస్తుంది దాదాపు సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది ఈ సమావేశంలో రాయికల్ ప్రాంతానికి చెందిన ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమైన కార్యకర్తలు పాల్గొన్నారు.







# బాలికలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును ఆదర్శంగా తీసుకోవాలి



**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 24 (నినాదం)**

బాలికలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అమరచింతలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని మాట్లాడుతూ బాలికలు రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ వారి లక్ష్యాలను చేదించాలని సూచించారు. బాలికలకు న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు తమ సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.బాల్య వివాహ ముక్త్ భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉండి బాల్య వివాహరహిత సమాజాన్ని నిర్మూలించాలని కోరారు. డాక్టర్ మానస మాట్లాడుతూ బాలికలు తీసుకోవలసిన పోషక ఆహార పదార్థాలు, పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. వివిధ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థినిలకు బహుమతులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత ఎస్సై స్వాతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాష, ప్రధానోపాధ్యాయురాలు శారదా, పద్మమ్మ, విశ్రాంత ఉపాధ్యాయుడు షేక్ అహ్మద్, సిఆర్పి స్వామి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## హీరోలుగా ఎంట్రీ ఇస్తున్న డిఎస్పీ, లోకేశ్ కనగరాజ్





తెర వెనక సత్తా చాటిన ఎందరో సాంకేతిక నిపుణులు, డైరెక్టర్లు తెర పైనా సందడి చేశారు. నటులుగానూ తమదైన ముద్ర వేశారు. ఇదే దారిలో ఇపరేడు మరికొందరు హీరోలుగా పరిచయం కానున్నారు. రెండు దశాబ్దాలకు పైగా తన సంగీతంతో శ్రోతలను ఉర్రూతలూగిస్తున్న దేవిశ్రీ ప్రసాద్ ఎల్లమ్మ' మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. డపరే కళాకారుడిగా ఆయన నటిస్తున్నారు. 'బలగం' తర్వాత వేణు యెల్దండి తెరకెక్కిస్తున్న చిత్రమిది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం కూడా డీఎస్పీనే అందిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. 'ఖైదీ', 'విక్రమ్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులనూ థ్రిల్ చేసిన కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ'. వామికా గబ్బీ హీరోయిన్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక– యాక్షన్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'టూరిస్ట్ ఫ్యామిలీ'తో ప్రేక్షకులతోపాటు సినీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించిన మలయాళ దర్శకుడు అభిషన్ జీవింత్ ఈ మూవీలో ఓ పాత్ర పోషించిన ఆయన.. 'విత్ లవ్' తో హీరోగా మారారు. ఈ రొమాంటిక డ్రామాలో అనస్వర రాజన్ హీరోయిన్. మదన్ దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 6న తెలుగులోనూ విడుదల కానుంది. కొరియోగ్రాఫర్ యశ్ హీరోగా 'ఆకాశం దాటి వస్తావా' సినిమాని 'దిల్ రాజు ప్రొడక్షన్స్' సంస్థ గతంలో ప్రకటించింది. ఈ మేరకు ఓ వీడియోనూ విడుదల చేసింది. కానీ, తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. ఈ విభిన్న ప్రేమకథా చిత్రానికి శశికుమార్ దర్శకుడు. ఫైట్ మాస్టర్ పీటర్ హెయిన్ మూవీ కూడా అంతే. అనౌన్స్ చేసి చాలాకాలమైనా మరో అప్‌డేట్ లేదు. ఈ చిత్రానికి మా వెట్రి దర్శకుడు.



NINADAM CINEMA

## ప్రతి విరామానికి ఓ అర్థం


### అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో ఎమోషనల్ డ్రామా నేపథ్యంతో రూపొందిన చిత్రం 'లాక్‌డౌన్'. ఏఆర్ జీవా దర్శకత్వం వహించారు. గతేడాది విడుదల కావాల్సిన ఈ సినిమాని తమిళనాడులోని పలు ప్రాంతాల్లో సంభవించిన తుపానుతో పాటు పలు కారణాలతో విడుదలను వాయిదా వేసింది నిర్మాణసంస్థ. ఎట్టకేలకు ఈ సినిమా కొత్త విడుదల తేదీని ఖరారు చేసుకుంది. ఈ సినిమా ఈ నెల 30 థియేటర్లలో విడుదల కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సామాజిక మాధ్యమాలలో 'ప్రతి విరామానికి ఓ అర్థం ఉంటుంది' అంటూ ఓ పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది. నాయికా ప్రాధాన్యంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ అనిత అనే పాత్రలో కనిపించనుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఎదురైన సమస్యలతో సతమతమవుతున్న ఓ యువతిగా ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌తో వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని రూపొందించినట్లు స్పష్టంచేసింది

## ఏప్రిల్ 10న స్వయంభు విడుదల



యంగ్ అండ్ డైనమిక హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్–ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజికమాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం.



## దురంధర్‌ను మించిన బోర్డర్-2

దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ.32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ.28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో – పాక యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు.

## నెట్‌ఫ్లిక్స్‌లో 29న ఛాంపియన్ విడుదల

తెలంగాణ రాజకార్లను ఎదురొడ్డిన బైరాన్‌పల్లి గ్రామ కథ ఆధారంగా రోషన్ హీరోగా తెరకెక్కిన పీరియాడిక యాక్షన్ మూవీ 'ఛాంపియన్' గత డిసెంబరులో బాక్సాఫీసు ముందుకొచ్చి మంచి టాక తెచ్చుకుంది. ఇందులోని గిరగిరతో పాటు పాటలు హిట్ అయ్యాయి. ఇపరేడు ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈనెల 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అనస్వర రాజన్, అవంతిక, రచ్చరవి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇందులోని 'గిర గిర గింగిరాగిరే' పాట విశేషంగా అలరించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న రోజులవి. రజాకార్ల దౌర్జన్యాలకు తెలంగాణ పల్లెలన్నీ చిగురుటాకులా వణికిపోతుండగా.. బైరాన్‌పల్లి లాంటి కొన్ని ఊళ్లు మాత్రం వీరోచితంగా పోరాడుతూ అందరిలో స్వాతంత్య కాంక్ష రగిలించే ప్రయత్నం చేస్తుంటాయి. అదే సమయంలో సికింద్రాబాద్‌కు చెందిన ఆంగ్లో ఇండియన్ కుర్రాడు మైఖేల్ సి.విలియమ్స్ (రోషన్) ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎంతో పేరు తెచ్చుకుంటాడు. తన ప్రతిభతో ఇంగ్లాండ్ మాంచెస్టర్ ఫుట్‌బాల్ క్లబ్‌లో ఆడే అవకాశాన్ని అందుకుంటాడు. కానీ, మైఖేల్ తండ్రి నేపథ్యం కారణంగా తను లీగల్‌గా ఆ దేశానికి వెళ్లే దారులు మూసుకుపోతాయి. దీంతో ఎలాగైనా 20 రోజుల్లో ఇంగ్లాండ్‌కు వెళ్లేందుకు అక్రమ మార్గం ఎంచుకుంటాడు. కానీ, దారితప్పి బైరాన్‌పల్లికి వెళతాడు దానికి కారణమేంటి ఆ ఊరి వాళ్లతో కలిసి రజాకార్లపై పోరుకు ఎందుకు సిద్ధమయ్యాడు బైరాన్‌పల్లి గ్రామస్థుల పోరాటాన్ని అణగదొక్కి.. వాళ్లను అంతం చేసేందుకు ఖాసిం రజ్వీ రంగంలోకి దింపిన బాబు దేశ్‌ముఖ్ (సంతోష్ ప్రతాప్)తో మైఖేల్‌కు ఉన్న విరోధం ఏంటి అన్నది మిగతా కథ.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787